# ఆర్గాన్ న్యూస్

VOICE OF DEMOCRACY

తెలుగు దినపత్రిక

సంపుటి :18 సంచిక :73 ఖమ్మం, తెలంగాణ శుక్రవారం 27.03.2026 పేజీలు :12, వెల : 2/-

Circulating to : Hyderabad, Khammam, Warangal, Nalgonda, Karimnagar, Adilabad, Medak and Mahabubnagar



WE ARE HIRING

ఆర్గాన్ NEWS

విలేఖరులు కావలెను

జిల్లాస్థాయి రిపోర్టర్లు.. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు కావలెను

2009లో సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో ప్రారంభమై దిగ్విజయంగా నడుస్తూ.. ప్రజాధరణ పొందిన ఆర్గాన్ న్యూస్ ఇప్పుడు వెబ్ ఛానల్ ద్వారా 24 గంటలు నిరంతర వార్తా ప్రసారాలతో ప్రపంచ వ్యాప్తంగా రాబోతుంది.. ఉమ్మడి రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లోని నియోజకవర్గ రిపోర్టర్‌గా పని చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము..

కావలసిన ప్రాంతాలు:
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రజాస్వామ్యపు విలువలు కలిగి ప్రజల గొంతుకగా నిలిచే వార్తలు అందించగలిగే నైపుణ్యం గలవారు మాత్రమే మాతో కలిసి నడవండి..

SEND RESUME : organ.today@gmail.com 9849896178




## మార్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### టిప్పర్‌ను ఢీకొని బస్సు దగ్ధం

### 13మంది ప్రయాణికుల మృతి

### పలువురికి తీవ్ర గాయాలు

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మార్కాపురం, మార్చి 26 : ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్ కు చెందినదిగా గుర్తించారు. గురువారం ఉదయం 6-6.30 గంటల మధ్య ఈ ఘోరం జరిగింది. ఘటనా స్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

-మిగతా 04 లో..

# గత ప్రభుత్వ బకాయిలు కడుతున్నాం

ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

ఇప్పటి వరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం

విద్య, వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం

సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు

అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పకొచ్చారు.

02

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి

సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష



హైదరాబాద్, మార్చి 26 : రాష్ట్రంలోని ప్రతి చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి

-మిగతా 2 లో..



10

### భారత్ నౌకలకు హర్మూజ్‌లో అనుమతి

ప్రకటించిన ఇరాన్



10

### నా మాటలు సీరియస్‌గా తీసుకోండి

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



11

### బ్యాంకులకు మూడు రోజుల సెలవులు



## శాసనసభ్యులకు క్రీడా పోటీలు

02

28, 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ

మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి

## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్లు

మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం

నేడు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు.



02



## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు

ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం..

ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్

02

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ (ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు

మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు

మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, మార్చి 26 : రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ

-మిగతా 2 లో..



| నేటి చికెన్ ధరలు | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 180 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 207 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 300 (కిలో) |
| స్కిన్ లెస్ | 342 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹64

## పద్దులపై చర్చలు పక్కనపెట్టి కేసీఆర్ గురించి గొప్పలా?

మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా

దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా?

సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై

మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్, మార్చి 26 :బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని

-మిగతా 2 లో..



## కడియం, సంజయ్‌లపై విచారణ

విచారణ ఏప్రిల్ 16కు వాయిదా

హైదరాబాద్,మార్చి 26 : పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ

-మిగతా 2 లో..



## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ

పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు

హైదరాబాద్, మార్చి 26 : శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా

-మిగతా 2 లో..

ఆర్గాన్ న్యూస్
2
తెలంగాణ
శుక్రవారం
27 మార్చి 2026
www.organnews.in
organ.today@gmail.com
@organnews

# భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామ చంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

# పద్దులపై చర్చలు పక్కనపెట్టి కేసీఆర్ గురించి గొప్పలా?

(మొదటిపేజీ తరువాయి)

చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది. కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ పేరుతో మోసాలు

## ముఠాను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్, మార్చి 26 :** ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. రాజేశ్ వెంకట్ రామన్, అభిషేక్, విలియమ్స్, మన్మీత్ శర్మ ముఠాగా ఏర్పడి రూ.26 కోట్ల మేర అక్రమ లాలాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ పేమెంట్ గేట్‌వేలను నిందితులు తయారు చేసినట్లు విచారణలో వెల్లడైంది. యూపీఐ, ఐఎంపీఎస్ కార్డ్ ట్రాన్సాక్షన్‌ల ద్వారా డబ్బులు మళ్లించినట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ప్రతి లావాదేవీపై 2 శాతం నుంచి 5శాతం వరకు కమిషన్ వసూలు చేసినట్లు గుర్తించారు. ఫేక్ కంపెనీల పేర్లతో మ్యూల్ ఖాతాలు సృష్టించి, నగదు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. సూర్యోదయ బ్యాంక్ ద్వారా పేమెంట్ గేట్‌వే సేవలు వినియోగించినట్లు ఆధారాలు సేకరించారు. నిందితుల నుంచి 4 ల్యాప్‌టాప్‌లు, 6 మొబైల్స్, 9 చెక్‌బుక్‌లు, రూ.6.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరికొంత మంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

- నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన
- రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం



**నిజామాబాద్, మార్చి 26 :** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

# గత ప్రభుత్వ బకాయిలు కడుతున్నాం

**హైదరాబాద్, మార్చి 26 :** 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

(మొదటిపేజీ తరువాయి)



రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0-10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యాలో పాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టిక తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులకు క్రీడా పోటీలు

**హైదరాబాద్, మార్చి 26 :** రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతు న్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్నపోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# ఆరోగ్యశ్రీపై అబద్ధాలు

(మొదటిపేజీ తరువాయి)



దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# కడియం, సంజయ్‌లపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**హైదరాబాద్,మార్చి26 :** గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్-డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్‌తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్



నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.



# లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

www.organnews.in
organ.today@gmail.com
@organnews

తెలంగాణ
శుక్రవారం
27 మార్చి 2026



ఆర్గాన్ న్యూస్

# ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు

- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 26 :** హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

### ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి

తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, స ి ఎ ం ఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## నేడు శ్రీరామనవమి మేడుక

- నగరంలో శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు
- యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, మార్చి 26 :** శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సంతాపం
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్, మార్చి 26 :** మార్కాపురం జిల్లా రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

### పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్, మార్చి 26 :** రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

### విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మార్చి 26 :** దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు.ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంవొయూలు.. రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పనిచేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

### అధికారుల హోదాల పునర్వ్యవస్థీకరించిన ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 26 :** తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే.. అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ, నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం, మెరుగైన కమ్యూనికేషన్ , సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే టెక్నాలజీ పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ, చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

### ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధింపు

**న్యూఢిల్లీ, మార్చి 26 :** వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది .రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. ఆ సమయంలో రితేష్‌కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. రైల్వే ప్రయాణికుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యం అని తేల్చి చెప్పింది.

## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

**న్యూఢిల్లీ, మార్చి 26 :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీ రాత్రి జ్వరం కారణంగా ఆమె న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. చికిత్సకు సోనియా ఆరోగ్యం సహకరిస్తోందని వెల్లడించారు. ఆమెకు సీనియర్ డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోందని, ఇంకా పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కాగా, డాక్టర్లు సిస్టమేటిక్ ఇన్‌ఫెక్షన్‌ను నయం చేయడానికి సోనియాకు యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరికొన్ని రోజులు ఆమెను ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స అందించే అవకాశం ఉంది.


## ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ

### ఇజ్రాయిల్ దాడిలో నేవీ చీఫ్ అలీరెజా దుర్మరణం

**టెహ్రాన్, మార్చి 26 :** ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ చీఫ్ అలీరెజా తంగ్సిరిని ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఇజ్రాయెల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ తీర ప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌పై జరిపిన దాడుల్లో అలీరెజాతో పాటు మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతి చెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఈ విషయంపై ఇరాన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా ఐఆర్‌జీసీ నేవీ చీఫ్ పదవిలో కొనసాగుతున్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను ఆయనే పర్యవేక్షిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్-అమెరికా మధ్య ఒకవైపు చర్చలు జరుగుతుండగానే మరోవైపు దాడులు కూడా కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా ఇజ్రాయెల్‌లోని కెఫర్ ఖాసీం ప్రాంతంలో ఐదుగురు, టెల్ అవీవ్‌లో ఇద్దరు గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణు మౌలిక సదుపాయలకు సంబంధించిన పరిశ్రమలపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటన చేసింది.

## నేడు సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై వివరించే ఛాన్స్




**న్యూఢిల్లీ, మార్చి 26 :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రు లతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## బాలకృష్ణకు అరుదైన గౌరవం

### జీవిత సాఫల్య పురస్కారం అందచేత

**న్యూఢిల్లీ, మార్చి 26 :** నందమూరి బాలకృష్ణ కెరీర్లో ఆయనకు మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. న్యూఢిల్లీలోని భరత్ మండపంలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ ఢిల్లీ చలనచిత్రోత్సవం 2026 వేడుకల్లో బాలకృష్ణను 'భైరవ-రుద్ర' జీవిత సాఫల్య పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. సినిమా రంగంలో యాభై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలకృష్ణ పౌరాణిక పాత్రల్లో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించడమే కాకుండా, మాస్ ఎంటర్‌టైనర్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఆయనకే చెల్లింది. మార్చి 25న జరిగిన ఈ వేడుకలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలయ్య ఈ అవార్డును అందుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'భగవంత్ కేసరి' 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో 'ఉత్తమ తెలుగు చిత్రం'గా నిలిచి సంచలనం సృష్టించింది. కళారంగానికి బాలకృష్ణ చేసిన విశేష కృషిని గుర్తిస్తూ 2025లో భారత ప్రభుత్వం దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'తో గౌరవించింది. నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో (బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి), రాజకీయ నాయకుడిగా కూడా బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు.

# ట్రంప్ మూర్ఖత్వానికి ప్రపంచదేశాలు మూల్యం!



**అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది.**

అక్షర నిజం

ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి.

ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

26-02-2026

ఎడిటర్

# మార్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- టిప్పర్‌ను ఢీకొని బస్సు దగ్ధం
- 13మంది ప్రయాణికుల మృతి
- పలువురికి తీవ్ర గాయాలు



**మార్కాపురం, మార్చి 26 :** మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

## బస్సుప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- ప్రమాదంపై అధికారులతో ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన సేవలకు ఆదేశం



**అమరావతి, మార్చి 26 :** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరుపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు జగిత్యాల నుంచి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంపై డ్రైవర్‌ను విచారించగా.. తన వాహనం స్టీరింగ్ స్టక్ అయ్యిందని చెప్పాడని.. దీనిపై నిజానిజాలను అధికారులు పరిశీలిస్తున్నారని సీఎంకు తెలియజేశారు. బస్సు పూర్తిగా ఆపోజిట్ రూట్‌లో వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పరిస్థితి విషమంగా ఉన్నవారిని గుంటూరు ఆసుపత్రికి తరలించే ఆలోచనలో ఉన్నామని సీఎంకు జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం**

**న్యూఢిల్లీ, మార్చి 26 :** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది.

## బస్సు కండిషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు

**మార్కాపురం, మార్చి 26 :** మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

## మార్కాపురం ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి

- ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందన్న డిప్యూటి సిఎం పవన్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



**అమరావతి, మార్చి 26 :** మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారు లను మంత్రి అదేశించారు. ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

**వైసిపి నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు**

**చిత్తూరు, మార్చి 26 :** శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం ర–ుజువు కావడంతో తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇ–బిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమ–రనారాయణ, అప్పటి ఎస్ఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్ఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

## పంటపొలాల్లో ఏనుగుల తిష్ట

**ఆందోళనలో రైతులు**

**చిత్తూరు, మార్చి 26 :** చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## వినియోగదారులకు షాక్

**పెట్రో, డీజిల్ ధరలు పెంచిన నయారా**

**న్యూఢిల్లీ, మార్చి 26 :** ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్టాల్లో్ర ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్–బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో–బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

ప్రాంతీయం

# రాములోరి కల్యాణానికి సిద్ధమైన భద్రాద్రి

## మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు, సీఎం రేవంత్ రెడ్డి రాక..

**భద్రాచలం ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రేపు జరిగే శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణానికి అంగరంగ వైభవంగా సిద్ధమవుతోంది. మిథిలా కళ్యాణ మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు భద్రాచలం చేరుకొని, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆనవాయితీగా ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అదే సమయంలో రామాలయం పునరాభివృద్ధి మరియు పునరుజ్జీవన పనులకు తొలి దశలో రూ.351 కోట్లతో శంకుస్థాపన చేయనున్నారు. భద్రాచలం రామాలయం తో పాటు పట్టణ అభివృద్ధికి మూడు దశల్లో మొత్తం రూ.586 కోట్ల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

### భక్తులకు అన్ని సౌకర్యాలు

భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటు చేసే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు



ప్రారంభించినట్లు తెలిపారు. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డికి రామ భక్తుల తరపున స్వాగతం పలుకుతూ, భద్రాచలం అభివృద్ధికి ఆయన పెద్ద మనసుతో నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు. రేపటి సీతారాముల కల్యాణం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరగనుంది.



# ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్ హెచ్చరిక

## ఆలస్యం అసలు సహించం!

**ఖమ్మం ,ఆర్గాన్ న్యూస్,మార్చి 26:** సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాలో ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన ఆయన, పనుల్లో ఆలస్యం చేస్తే సహించబోమని కఠినంగా హెచ్చరించారు. మండలంలో మంజూరైన 802 ఇండ్లలో ఎక్కువవి వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని వేగంగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ దశల ప్రకారం నిధులు విడుదల అవుతున్నందున పనులు ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. నాణ్యతతో, నిర్దిష్ట గడువులో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# పీఎం స్వనిధి లబ్ధిదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**ఖమ్మం, ఆర్గాన్ న్యూస్ , మార్చి 26:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, ఖమ్మం మెప్మా సమన్వయంతో పీఎం స్వనిధి లబ్ధిదారులైన వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం' నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ ఏజీఎం శ్రీ యశ్వంత్ సాయి, ఖమ్మం ఎల్‌డీఎం ఏ. రవి ప్రసాద్, టీఎంసీ సుజాత, టీజీబీ రీజినల్ మేనేజర్ శ్రీ ప్రసన్న కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎం శ్రీ హరినాథ్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీ శ్రీనివాస్ మరియు ఇతర బ్యాంక్ అధికారులు, సీఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు వీధి వ్యాపారులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాపార లాభాల్లో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయడంలోని ప్రాముఖ్యత. నగదు రహిత చెల్లింపుల ద్వారా లభించే క్యాష్‌బ్యాక్ మరియు ఇతర ప్రయోజనాలు. కేవైసీ ౘ సైబర్ మోసాలపై బ్యాంకు ఖాతాల భద్రత, ఓటీపీ ఎవరికీ చెప్పకూడదని మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీమా పథకాలు: పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన మరియు పీఎం సురక్ష బీమా యోజన ద్వారా తక్కువ ప్రీమియంతో లభించే రక్షణ. అదనపు రుణాలు: రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి విడతల్లో పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం. ఈ సదస్సులో సుమారు 100 మంది లబ్ధిదారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది.



గురువారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. శ్రీ సుధా గారిని ఎన్ఎస్పీ గెస్ట్ హౌజ్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

# ఖమ్మంలో 'నిధి ఆప్ కె నికత్'

## ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్!

**ఖమ్మం,ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** ఉద్యోగులు, పింఛనుదారుల సమస్యల పరిష్కారం కోసం 'నిధి ఆప్ కె నికట్' కార్యక్రమాన్ని శుక్రవారం గొల్లగూడెం జీవి మాల్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ వై.డి. శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:00 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ సేవలు, జ్యూఖీూ విధానాలు, కొత్త సంస్థల నమోదు, పెన్షన్ సమస్యలు, పీఎం వికసిత భారత్ రోజ్‌గార్ యోజనపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆశా వర్కర్ల భిక్షాటన

**మహబూబాబాద్, ఆర్గాన్ న్యూస్, మార్చ్ 26:** గౌరవ వేతనం 18 వేల రూపాయల తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో ఆశాలు బిక్షాటన తో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని,పీ.ఎఫ్ .... ఈ. ఎస్.ఐ .... రిటైర్మెంట్ బెనిఫిట్స్..వేతనాల పెంపు, పని భారం తగ్గింపు తదితర హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశాలకు ఫీవర్, కంటి వెలుగు, టీ.బీహెచ్చితర సర్వేలుహా చేయించుకొని నేటి వరకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఆశాల సమస్యలు



పరిష్కరించాలని లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ బిక్షాటన కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.

# మండలంలో కొనసాగుతున్న 'శ్రీరక్ష ఆరోగ్య యాత్ర'

**బోనకల్, ఆర్గాన్ న్యూస్ మార్చి 26 :** గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఉచిత వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో శ్రీరక్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'శ్రీరక్ష ఆరోగ్య యాత్ర' మండలంలో కొనసాగుతోంది.గురువారం చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు నేతృత్వంలో యాత్ర నిర్వహించారు. ఆరోగ్య యాత్ర నిర్వహిస్తున్న డాక్టర్ జి.వి.ను సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిరునోముల సర్పంచ్ చంద్రకళ, చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉ



పసర్పంచ్ పల్లా కొండలరావు పాల్గొని ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.



# బ్లూ - బ్లాక్ - గ్రీన్ షర్ట్స్ కవాతు

## సభ పోస్టర్లను ఆవిష్కరించిన పిడమర్తి రవి

**ఖమ్మం టూ టౌన్, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** జెడ్పి సెంటర్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లూ "బ్లాక్ గ్రీన్ షర్ట్" ఆధ్వర్యంలో నిర్వహించబడిన కవాతు సభకు సంబంధించిన పోస్టర్లను మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆవిష్కరించి మాట్లాడారు . ఏప్రిల్ 14న సాయంత్రం 4 గంటలకు బషీర్బాగ్ బాబు జగ్జీవన్రామ్ విగ్రహం వద్ద ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కవాతు – సభను నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు . ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను మరియు పెన్షన్స్ సౌకర్యం కనిపించాలని అలాగే ఎస్సీలకు 20% , బీసీలకు 42% మరియు ముస్లింలకు 12% రిజర్వేషన్లు కల్పించాలని , మానవహక్కుల వ్యతిరేక చర్యలను నియంత్రించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు జిల్లా విజయకుమార్ , గౌర అధ్యక్షులు నక్క మహేష్ , సీనియర్ నాయకులు మట్టే గురుమూర్తి , వినాయకరావు , వేల్పుల మురళి , రాజేష్ , బొబ్బిలి భరత్ చంద్ర , నరేష్ , రాంబాయి అమ్మ , రాజేష్ , సునీత పాల్గొన్నారు.



## మార్చి 30న జరిగే

# అసెంబ్లీ ముట్టడి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు

**ఖమ్మం టూ టౌన్, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ

**హైదరాబాద్, మార్చి 26 :** తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణలోనూ 'ప్రజా సూచన పోర్టల్' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిగ్ వం-ర్కర్స్ బిల్ ను నిఖిల్ డే ప్రశంసించారు. ఈ బిల్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పాల్గొన్నారు.

## ప్రకృతి నుంచి పరమార్థం వరకు

# మనిషి ప్రయాణం

### దత్తాత్రేయుడి బోధనలు

ప్రతి జీవి గురువే దత్తాత్రేయుడు తనకు 24 మంది గురువులు ఉన్నారని చెప్పాడు. ప్రకృతిలోని ప్రతి జీవి మనకు ఒక పాఠం నేర్పుతుంది. నీటిలో ఉండే చేప, నేలమీద సంచరించే తాబేలు, ఆకాశంలో విహరించే పక్షి–ఇవి అన్నీ జీవన విధానానికి మార్గదర్శకాలు. చేప నీటిలో ఉన్నప్పటికీ దాని దృష్టి ఒడ్డుపైనే ఉంటుంది, ఎందుకంటే దాని గుడ్లు అక్కడే ఉంటాయి. తాబేలు ఎక్కడ ఉన్నా తన సంతానంపైనే దృష్టి కేంద్రీకరిస్తుంది. పక్షి స్వేచ్ఛగా ఆకాశంలో విహరిస్తూ జీవితం యొక్క స్వాతంత్ర్యాన్ని తెలియజేస్తుంది.

### జీవిత సత్యం

సుఖం, దుఃఖం అనివార్యం జీవితం అశాశ్వతం. మనం అనుభవించే సుఖాలు తాత్కాలికమే. సుఖం తరువాత దుఃఖం, భోగం తరువాత రోగం రావడం సహజం. శరీర ధ్యాస నుంచి మనసును మెల్లగా దూరం చేస్తే, అది శాశ్వతమైన సుఖశాంతుల వైపు మళ్లుతుంది.

### నేర్పు.. ఓర్పు.. కూర్పు

విజయానికి మూడు సూత్రాలు జీవితంలో నేర్పు, ఓర్పు, కూర్పు అనే మూడు లక్షణాలు చాలా ముఖ్యమైనవి. పరిస్థితులు ప్రతికూలంగా మారినప్పుడు, ఆపదలు ఎదురైనప్పుడు మనసు కోల్పోకుండా, సరైన దిశలో ఆలోచిస్తే ధైర్యం, సాహసం కలుగుతాయి. అవసరమైన విషయాలపై మాత్రమే దృష్టి పెట్టి, ముందుగా ప్రణాళిక చేసుకుంటే మనసు ఏకాగ్రత పొందుతుంది.

### కష్టాల్లో ఆశ -- గడ్డి పోచల సందేశం

నీటిలో గడ్డి పోచలు చిన్నవిగా కనిపించినా, ప్రవాహంలో కొట్టుకుపోయే వారిని కాపాడే గునపాలవుతాయి. అలాగే జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు అవే మనకు బలంగా మారుతాయి. చీకటి తరువాత వెలుగు వచ్చినట్లే, కష్టాల



తరువాత సుఖం తప్పకుండా వస్తుంది.

### హనుమంతుని కార్యసాధన

లక్ష్య సాధనకు ప్రేరణ కార్యసాధనలో హనుమంతుడి దృఢనిశ్చయం ఆదర్శం. తన బలం తెలుసుకుని, మహేంద్రగిరి నుంచి లంక వరకు సముద్రాన్ని లంఘించాడు. మార్గమధ్యంలో వచ్చిన అడ్డంకులను అధిగమిస్తూ, సీతమ్మను కనుగొని రాముడి సందేశాన్ని అందించాడు. లంకను దహించి విజయవంతంగా తిరిగి వచ్చాడు. ఈ ప్రయాణం మనకు లక్ష్యంపై దృష్టి, నిబద్ధత, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని చెబుతుంది.

### మనసు మారితే జీవితం మారుతుంది

జీవితం ఒక పాఠశాల.. ప్రకృతి, పరిస్థితులు, మహానుభావులు అందరూ మన గురువులే. నేర్పు, ఓర్పు, క్రమశిక్షణతో ముందుకు సాగితే కష్టాలు సైతం విజయానికి మార్గం వేస్తాయి. శాశ్వతమైన సుఖశాంతి మనలోనే ఉందని గ్రహించినప్పుడు జీవితం నిజమైన అర్థాన్ని అందిస్తుంది.

– సేకరణ :ఆర్గాన్ న్యూస్ డెస్క్.



# 30 ఏళ్ల కల నెరవేరింది

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన కార్పొరేటర్ చంద్రకళ

**ఖమ్మం వన్ టౌన్, ఆర్గాన్ న్యూస్ :** 25వ డివిజన్ రిక్కాబజార్ సెంటర్‌లో లబ్ధిదారి తో కలిసి ఇందిరమ్మ ఇల్లు ను కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. 30 ఏళ్లుగా రేకుల ఇంట్లో జీవనం సాగిస్తూ, టీ స్టాల్‌తో కుటుంబాన్ని పోషించుకుంటున్న గుమ్మడివెల్లి ఉషా తన సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే ఈ అవకాశం దక్కిందని తెలిపారు. పేదల సొంతింటి కలలను నిజం చేస్తూ ఇందిరమ్మ పథకం ప్రజల్లో విశ్వాసం పెంచుతోందని స్థానికులు పేర్కొన్నారు.

ప్రాంతీయం

# “అవమానాల మధ్య పోరాటం... ప్రజల కోసమే నా రాజకీయాలు”

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- శాసనసభ పవిత్రతను కాపాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు
- తెలంగాణ భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగుతుంది



**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** గత పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎన్నో అవమానాలు ఎదురైనా, మైక్ ఇవ్వని పరిస్థితులు వచ్చినా కూడా ప్రజల పక్షాన నిలబడి అర్ధరాత్రి వరకు సభలోనే ఉండి తన బాధ్యతను నిర్వర్తించానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లడమే తన ధ్యేయమని, ఎప్పుడూ సభా నియమాలను అతిక్రమించలేదని స్పష్టం చేశారు. శాసనసభను కోట్లాది మంది ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్ర దేవాలయంగా భావిస్తున్నామని, దాని గౌరవాన్ని కాపాడడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సభా మర్యాదలను గౌరవిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పంతోనే అధికారాన్ని ప్రజలు తమ చేతుల్లో పెట్టారని, పదవుల కోసం కాకుండా తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు తాము ఈ స్థాయికి వచ్చామని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా సంక్షేమమే తమ అంతిమ లక్ష్యమని, అదే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తామని, ప్రజల ఆశలు నెరవేర్చడమే తమ ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.



# బూతు స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి సమీక్ష సమావేశాలు

**ఖమ్మం ఆర్గాన్ న్యూస్:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూతు స్థాయి సమన్వయ సమీక్ష సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ డివిజన్ బల్లేపల్లిలో సమావేశం నిర్వహించారు. డిసిసి అధ్యక్షుడు నాగండ్ల దీపక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను బూతు స్థాయి నుంచి ఇంటింటికి చేరవేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి బూతును బలోపేతం చేసేందుకు ఎనిమిది మందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారి ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తే పార్టీతో పాటు ప్రభుత్వానికి కూడా బలమైన మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ఐఎన్‌టీయూసీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**ఖమ్మం/చింతకాని, ఆర్గాన్ న్యూస్:** మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రతి రెవెన్యూ గ్రామంలో ఏర్పాటు చేసి క్వింటా 2, 400 రూపాయలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఎకరాకు 40 క్వింటాలు కొనుగోలు చేయాలని తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ కి వినతి పత్రం ఇచ్చారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సీనియర్ నాయకులు వత్సవాయి రాములు, మద్దిని బసవయ్య , రౌతు అప్పారావు, మడుపల్లి కిరణ్ , తోటకూరి వెంకట నరసయ్య, బల్లి వీరయ్య, మాదిలేని రవి , గడ్డం కోటేశ్వరరావు, దేశబోయిన ఉపేందర్, నక్కనబోయిన శాంతారావు, సిపిఎం పార్టీ మండల కమిటీ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్‌లో రైతుల ధర్నా..

**బోనకల్,ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** రక్తాన్ని శ్రమగా మార్చి పంటలు పండిస్తున్న అన్నదాతలకు న్యాయం చేయాలని, వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. అలాగే, కొనుగోళ్లపై విధించిన పరిమితిని ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండల కేంద్రంలో సిపిఎం, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో రైతు సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ముందుగా సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరిన రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయం, ఖమ్మం బస్టాండ్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. అనంతరం తమ సమస్యలను వివరించిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మద్దెల రమాదేవికి అందజేశారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, రైతు సంఘం నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లూరు ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్

- భక్తులకు అన్ని సౌకర్యార్థం అన్ని రకాల వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించుకొని అభివృద్ధి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు సౌలభ్యాలు ఆలయ అభివృద్ధి పై వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆర్చి నిర్మాణం రోడ్డు విస్తరణ కళ్యాణ కట్ట కళ్యాణ మండపం పార్కింగ్ స్థలాల ఏర్పాటు ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్కిటెక్ బృందం దేవాదాయ శాఖ డి ఈ రమేష్ బాబు తాసిల్దార్ తోట రవీందర్ ఆలయ ఈవో మహేష్ ఎంపీడీవో బద్రు నాయక్ ఆలయ అర్చకులు సంబంధిత అధికారులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సరిపడా ఇంధన -ఎల్పిజి నిలువలు

- ప్రజలెవరు అసత్య ప్రచారాలను నమ్మవద్దు
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** జిల్లా ప్రజలకు సరిపడా ఇంధన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల నిలువలు ఉన్నాయయి ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంధన నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీల వద్ద సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని ముందస్తు బుకింగ్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని కూడా వారు పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా డీలర్లు రీటైల్ యూనిట్లు సివిల్ సప్లైస్ అధికారులతో సమన్వయం చేయడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కూడా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ప్రజలెవరు సోషల్ మీడియాలోఇతర మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలను వదంతులను నమ్మి ఆందోళనకు గురికావద్దని కోరారు. ఇంధనాన్ని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.




# దళిత బంధు నిధులు విడుదల చేయాలి

- చేవెళ్ల ఎస్సి డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి
- తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్

**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ చేవెళ్లే డిక్లరేషన్ అమలు చేయాలి.కాంగ్రెస్ ఎన్నికలల్లో దళితులకు అంబేద్కర్ అభయహస్తం పథకం12లక్షలు అమలు చేయాలి చట్టబద్ధత కల్పించాలి. మొదటి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో దళిత బంధు కోసం కేటాయించిన వేయి కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయి బట్టి విక్రమార్క చెప్పాలి.నేను దళిత బిడ్డను అని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బడ్జెట్ లో నిధులు ఎందుకు కేటాయించలేదో సమాధానం చెప్పాలి.కేవలం దళితుల ఓట్లకోసం చేవెళ్ల డిక్లరేషన్ చేశామని చెప్పి,దళితలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి.త్వరలోనే చేవెళ్లలో దళితుల ఆత్మగౌరవ భారీ సదస్సును ఏర్పాటు చేసి.రేవంత్ రెడ్డి,మంత్రికర్గం చెస్తున్న మోసాలను ఎండగడుతాం చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని బాధ్యతగా స్వీకరించి దళిత మంత్రులు రాజీనామా చేయాలి.ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత బంధు సాధన సమితి నాయకులు కందుల లక్ష్మయ్య బడుపుల శంకర్, ఎనగందుల మొగిలి మత్రి రేణుక పులిగిల్ల మధుకర్ ఇల్లందుల సుధాకర్ కొమ్ముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ సందర్శించిన చైనా వ్యాపారులు



**మహబూబాబాద్ ఆర్గాన్ న్యూస్ మార్చ్ 26:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ ను చైనా దేశానికి చెందిన జాక్ ,హోయాన్ మిన్ అనే 2 రు వ్యాపారస్తులు సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుకొని వచ్చినహొతేజ రకం మిర్చి పంటను వారుహొపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... చైనా దేశం లో తేజ మిర్చి కన్నా ఘాటు ఎక్కువగా , తక్కువ గా ఉండే మిర్చిని పండిస్తారని , అయినా భారతదేశం లో పండే తేజ మిర్చిని చైనా దిగుమతి చేసుకుంటుందని , వారు ఈ మిర్చిని వంటల్లో కారానికి ఉపయోగిస్తారని , గత సంవత్సరం చైనా దిగుమతి చేసుకున్నహొతేజ రకం మిర్చిలో పెస్టిసైడ్స్ అవశేషాలు ఎక్కువగా ఉండటంతో సుమారు 100 కంటైనర్లు వెనుకకు పంపించారని ,రైతులు మార్కెట్ కు తీసుక వచ్చే మిర్చి లో ఆకులు ,హొంజలు లేకుండా శుభ్రంగా ఉండే విధంగా , తేమ లేకుండా తీసుకొని రావాలని , అంతేకాకుండా మిర్చికి పెస్టిసైడ్స్ ఎక్కువ కొట్టవద్దని ఆ విధంగా ఉంటే ఎక్కువ చైనా దేశానికి ఎగుమతి అవుతుందని , ఎక్స్ పోర్ట్ ఉంటే రేటు కూడా ఎక్కువ ఉంటుందని రైతులందరూ ఆ విధంగా ఉండేలా చూసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ 2 రు చైనా వ్యాపారస్తులు ఇక్కడి మిర్చిని షాంపిల్‌హొ తీసుకొని వెళ్లి టెస్ట్ చేసుకుంటారని , టెస్టింగ్ లో పురుగు మందుల అవశేషాలు తక్కువగా ఉంటే దిగుమతి చేసుకుంటామని వారు తెలిపారని చైర్మన్, వైఎస్ చైర్మన్ లు తెలిపారు.

# వేధింపులు తాళలేక ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



**మహబూబాబాద్, ఆర్గాన్ న్యూస్, మార్చ్ 26 :** వైద్యుడి వేధింపుల తో మనస్తాపానికి గురైన ఒప్పందల ఉద్యోగి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో కలకలం సృష్టించింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగి ఓరుగంటి అనిల్ కుమార్ ను డయాలసిస్‌ల స్పెషలిస్టు వైద్యుడు హరి ప్రసాద్ వేధింపులకు గురి చేయడం తో మనస్తాపానికి గురై ఇంటి వద్ద నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.విషయం తెలుసు కున్న అనిల్ కుమార్ స్నేహితులు బాధితుడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. బాధితుడికి చికిత్స అందిస్తున్నామని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ.... వైద్యుడు హరి ప్రసాద్ తనను కక్షపూరితంగా వ్యవహరించి సూటి , పోటీ మాటలతోహొటూషిస్తూ వేధించడమే కాకుండా మద్యం సేవించి ఆసుపత్రికి వచ్చి డయాలసిస్‌హొరోగులకు చికిత్స చేస్తాడని ఆవేదన వ్యక్తం చేశారు. విధులకు సక్రమంగా రాకుండా తరుచూ గైర్హజరవుతారని ఆరోపించారు. ఈ విషయం పై జిల్లా ఆసుపత్రి సూపరిండెంటెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ . బాధితుడికి చికిత్స అందిస్తున్నామని , అతని ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఈ సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేశామని , శాఖ పరంగా విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

# విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ ధర్నా

## విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరించాలని డిమాండ్



**మహబూబాబాద్, ఆర్గాన్ న్యూస్, మార్చ్ 26:** తమ సమస్యలు పరిష్కరించి ఉద్యోగులను క్రమబద్ధికరించాలంటూ తెలంగాణ ఆర్టిజన్ ల విద్యుత్ ఉద్యోగుల సంఘం (జేఏసీ) ఆధ్వర్యం లో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యుత్ కార్యాలయం ఎదుటహొ్ల కార్డులు ప్రదర్శిస్తు ధర్నా నిర్వహించారు.కార్మికులు ప్రభుత్వనికి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం (జేఏసీ) జిల్లాహొకార్యదర్శి పెద్ది బాస్కర్ మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్, ఆన్ మ్యాన్డ్, పీస్ రేట్ కార్మికులు 20 వేల మందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందితో సమానంగా పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు ప్రయోజనాలు పొందడం లేదని,హొ అరకొర వేతనాలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తూ ప్రమాదాల బారిన పడి కార్మికులు మృతి చెందితే పరిహారం నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను పరిష్కరించాలని లేని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామనిహొహెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ నేతలు అశోక్, మసుధ్ పాషా, వెంకటేశ్వర్లు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూములపై విగ్రహ నిర్మాణం వివాదం

## ఆరోపణలు, ప్రతిఆరోపణలు



**ములుగు ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** ములుగు జిల్లా మంగపేట మండలంలో గిరిజన పట్టా భూముల్లో ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణంపై వివాదం నెలకొంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలను మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య మాట్లాడుతూ, పద్మార్ రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 95, 96లో గిరిజనులకు చెందిన పట్టా భూముల్లో, వారి అనుమతి లేకుండా విగ్రహం ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. గిరిజన చట్టాలు (1/59, 1/70, పీసా చట్టం) ను ఉల్లంఘించే చర్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, టిడిపి నాయకులు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, గిరిజన హక్కులను కాపాడడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి విషయంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ఆదివాసి సంఘాలు తీవ్రంగా స్పందిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 26 :** రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. భద్రాద్రి రామాలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం మాస్టర్ ఎ÷–లాన్ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.351 కోట్లు కేటాయించామన్నారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యం దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొంది మురళి

**దమ్మపేట, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారిగా నిర్వహించిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. హోరాహోరిక సాగిన ఈ పోరులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది గొంది మురళి మోహన్ గెలుపొందారు. తన సమీప అభ్యర్థి న్యాయవాది మారం సతీష్ కుమార్ పై నాలుగు ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గొంది మురళీమోహన్ ను న్యాయవాదులు మరియు ముష్టిబండ గ్రామానికి చెందిన యువకులు దాట్ల మధు, కోలిగిపోగు లక్ష్మణ్, కొలికి పోగు శేషు బాబు, రవికుమార్ శాలువులతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.



## రోడ్డు భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత

### చింతకాని ఎస్సై వీరేంద్ర

**చింతకాని,ఆర్గాన్ న్యూస్:** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఎస్సై వీరేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం చింతకాని మండలంలోని కోదుమూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.




## మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం అమలుపరచాలి

### సిఐటియు డిమాండ్

**దమ్మపేట ఆర్గాన్ న్యూస్ :** మధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయల వేతనం పెంచాలని,మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎం ఈవో జగపతి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కమిటీ కన్వనర్ మురహరి రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్లో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల వాగ్దానాల కు సంబంధించి ప్రస్తావనే లేదని అన్నారు. మార్కెట్లో ధరలకు తగ్గట్లుగా విద్యార్థుల మెనూచార్జీలు పెంచకపోవడం వలన వంట ఏజెన్సీ లపై మోయలేని భారం పడుతుందని అన్నారు. వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని విద్యార్థులకు మెనూ సార్జీలు పెంచాలని ప్రభుత్వమే గుడ్లు పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, జయ పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన బుద్దారం గండి

**ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, వనపర్తి,మార్చ్26 :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలోని గండి అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. నేడు శ్రీరామనవమి సందర్భంగా దేవాలయంలో ఉదయం 06 గంటలకు సీతా రామచంద్ర స్వామి వారికి అభిషేకం, 11 గంటలకు స్వామి వారికి పట్టువస్త్రాలతో సమర్పణ,12:05 నిమిషాలకు సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంతో పాటు 1 గంటలకు అన్నదానం కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని కార్యనిర్వహణ అధికారి రామేశ్వర శర్మ మరియు జూనియర్ అసిస్టెంట్ నాగేష్ తెలిపారు... ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఆదాయం తక్కువ.. వ్యయం ఎక్కువ!

- మిర్యాలగూడ బడ్జెట్ ఆమోదం అభివృద్ధికి ప్రాధాన్యం...
- గ్రాంట్లపై ఆధారపడుతున్న ఆదాయం



**మిర్యాలగూడ ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** ఆదాయం కంటే వ్యయం అధికంగా ఉండే లోటు బడ్జెట్‌తో మిర్యాలగూడ మున్సిపల్ సంఘం 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను గురువారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమోదించింది. మొత్తం రూ. 7688.50 లక్షల ఆదాయానికి వ్యతిరేకంగా రూ. 7970.50 లక్షల వ్యయాన్ని ప్రతిపాదిస్తూ సుమారు రూ. 282 లక్షల లోటు బడ్జెట్‌ను రూపొందించారు. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ చిలుకూరి సుధ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బడ్జెట్ ముఖ్యాంశాలు**

మొత్తం ఆదాయం: 7688.50 లక్షలు
మొత్తం వ్యయం: 7970.50 లక్షలు
లోటు: 282 లక్షలు
పన్నుల ఆదాయం: 1692.00 లక్షలు
ప్రభుత్వ గ్రాంట్లు: 4856.00 లక్షలు
అభివృద్ధి పనులకు కేటాయింపు: 381.00 లక్షలు.

**గ్రాంట్లపై ఆధారపడుతున్న ఆదాయం**

మున్సిపాలిటీ ఆదాయంలో పెద్ద భాగం ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో ఉండటం గమనార్హం. స్వంత ఆదాయ వనరులు పరిమితంగా ఉండడం వల్ల గ్రాంట్లపై అధిక ఆధారపడటం కనిపిస్తోంది. ఇది భవిష్యత్తులో ఆర్థిక స్వయం సమృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బడ్జెట్ వ్యయంలో పరిపాలన ఖర్చులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ లక్ష్యంగా నిధులను వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.

**ప్రజాప్రతినిధుల మాటల్లో**

"పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రధాన లక్ష్యం. అందుకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించాం" అని ప్రజాప్రతినిధులు తెలిపారు.

**ఆర్గాన్ న్యూస్ విశ్లేషణ ప్రకారం**

లోటు బడ్జెట్ ఆర్థిక ఒత్తిడిని సూచిస్తోంది గ్రాంట్లపై అధికంగా ఆధారపడటం దీర్ఘకాలిక సవాలే.. అభివృద్ధి కేటాయింపులు మరింత పెంపు అవసరం.. స్వంత ఆదాయ వనరుల పెంపు మున్సిపాలిటీకి కీలకం.. లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన.

## నవమి మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు


### జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** నేడు నిర్వహించనున్న శ్రీరామనవమి మహోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, ట్రయల్ రన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిమిషానికో ప్రణాళిక (మినిట్ టు మినిట్ షెడ్యూల్) ప్రకారం అధికారులు సమీక్షించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద దిగిన ప్రాంతం నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ వరకు, అక్కడి నుండి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గాలను, దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు నిర్వహించనున్న భూమి పూజా కార్యక్రమాన్ని, అనంతరం మిథిలా స్టేడియంలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా భక్తుల రద్దీ, వీఐపీ కదలికలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. అన్ని మార్గాల్లో బ్యారికేడ్లు, సెక్యూరిటీ చెక్‌పోస్టులు, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మిథిలా స్టేడియంలో ఎస్‌ఎల్‌ఆర్ (సెక్యూరిటీ లియాజన్ రివ్యూ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది వివిధ శాఖల అధికారులకు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టవలసిన చర్యలపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి మహోత్సవాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, భక్తులు పోలీసు సూచనలు పాటించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన ఫెంపా నాయకులు

### ఆర్ఎంపీల సమస్యలపై సానుకూల స్పందన



**కుక్కునూరు ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** ఢిల్లీ లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడులను ఫెడరేషన్ (ఫెంపా) రాష్ట్ర నాయకులు కలసి ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలను విన్నవించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఎస్. ప్రసాద్ నేతృత్వంలో, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టీ.డి. జనార్ధన్, జేఏసీ చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి సహకారంతో ఈ భేటీ జరిగింది. తెలంగాణతో పాటు గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్ రాష్ట్రాల జేఏసీ నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సమయం కేటాయించి ఆర్ఎంపీల సమస్యలను సమగ్రంగా విన్నారని ఫెడరేషన్ నాయకులు తెలిపారు. దేశవ్యాప్తంగా, అలాగే రాష్ట్రంలో ఆర్ఎంపీల స్థితిగతులను అధ్యయనం చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శికి మంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో కూడా కమిటీ ఏర్పాటై అధ్యయనం కొనసాగుతోందని, త్వరలో రాష్ట్రంలో విస్తృత చర్చలు నిర్వహించి ఆర్ఎంపీల సంక్షేమం, వృత్తి భద్రత, గుర్తింపు అంశాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు ఢిల్లీలో సమన్వయం చేసి ఈ భేటీకి సహకరించిన కేంద్ర మంత్రులు, జేఏసీ నాయకులు, ఇతర ప్రముఖులకు ఫెడరేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి ఇది కీలక అడుగుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జీలుగుమిల్లి వద్ద బోర్డర్ చెక్‌పోస్ట్ ప్రారంభం




**కుక్కునూరు ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని తాటియాకులగూడెం వద్ద ఆంధ్రప్రదేశ్--తెలంగాణ సరిహద్దులో నూతన పోలీస్ బోర్డర్ చెక్‌పోస్ట్‌ను గురువారం అధికారులు ప్రారంభించారు. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్, బుట్టాయగూడెం మరియు టి.నర్సాపురం ఎస్సైలు కూడా హాజరయ్యారు. సరిహద్దు గుండా వెళ్లే వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షించడంలో ఈ చెక్‌పోస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతించాలని ఆదేశించారు. అక్రమ మద్యం, గంజాయి వంటి నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విధుల్లో ఉన్న సిబ్బంది 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

## వనపర్తి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా న్యాయవాది కిరణ్ ఎన్నిక



**ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, వనపర్తి,మార్చ్26 :** వనపర్తి బార్ అసోసియేషన్ జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా కిరణ్ కుమార్ గెలుపొందారు ప్రధాన కార్యదర్శి గా వెంకటరమణ గెలుపు పొందారని ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది అయిత కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు మొత్తం ఓట్లు 177 దాదాపు 85 శాతం పోలింగ్ జేరిందని చెప్పారు బార్ అసోసియేషన్ ఎన్నికలకు ఏం రాహుల్ రాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారని చెప్పారు వనపర్తి బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించినందుకు న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి అయిత కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు ఈసందర్భంగా వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా కిరణ్ కుమార్ విజయం సాధించి న శీ దు కు సీనియర్ న్యాయవాది అయిత కృష్ణ మోహన్ అభినందించారు.




## బాలికపై జరిగిన అన్యాయాన్ని అడిగిన వారిపై అక్రమ కేసులు

**ఆర్గాన్ న్యూస్ ప్రతినిధి, వనపర్తి,మార్చ్26 :** వనపర్తిలో అక్షర స్కూల్ లో మైనారిటీ బాలికపై జరిగిన అత్యాచారాన్ని ప్రశ్నించడానికి వెళ్ళిన నాయకులు నందిమల్ల అశోక్, చీర్ల.చందర్, మెకానిక్.శ్రీను మరో 6 మందిపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ వనపర్తిలో పోలీస్ స్టేషన్ ముందు మెరుపు ధర్నా నిర్వహించారు. బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములోహాధర్నా నిర్వహించారు. బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని యాజమాన్యాన్ని కాపాడాలనేపఘారీ కుట్రలో బాగంగా నాయకులను అరెస్ట్ చేశారని చెప్పారు. ప్రభుత్వపరంగా బాధిత బాలికకు,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంచేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ గౌడ్, పెద్దిరాజు, కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్సు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము,సి.పి.ఎం నాయకులు పరమేశ్వరా చారి , సి.పి. ఐ నాయకుడు గోపాల్ కృష్ణపాల్గొన్నారు.

## కాయిన్ పేరుతో భారీ మోసాలు

- యువత అప్రమత్తంగా ఉండాలి
- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి



**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** ఇటీవల కాలంలో బిట్ కాయిన్స్ వ్యాపారం ముమ్మరంగా జరుగుతుందని, ఫేక్ కాయిన్స్ ను ప్రజల్లోకి విచ్చలవిడిగా తీసుకొని వెళుతున్నారని కావున యువత అప్రమత్తంగా ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డా. ఏ ఎస్ శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బిట్ కాయిన్స్ పేరుతో, ఫేక్ కాయిన్స్ ను ప్రజలలోకి తీసుకొని వస్తున్నారని పోలీస్ కమీషనర్ ఎన్నిసార్లు ప్రజలను అప్రమత్తం చేసిన యువత ఆ ఫేక్ కాయిన్స్ కి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేక్ కాయిన్స్ పై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని, ఈ కాయిన్స్ లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షణీయమైన ప్రకటనలను ప్రచారం చేస్తూ, యువతను తన వలలో వేసుకుంటున్నారని, ఈ కాయిన్స్ పై పెట్టుబడి పెడితే మీకు కోట్లల్లో లాభాలు వస్తాయని అక్కడ పెట్టుబడులు తీసుకున్న తర్వాత ఆ ముఠా అదృశ్యం అవుతుందని దీనితో యువకులు మహిళలు పెట్టుబడులు పెట్టి డబ్బులు పోగొట్టుకుంటున్నారని దీనితో నిరుద్యోగం, ఆకలి, ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉంటుందని, పేర్కొన్నారు. బిట్ కాయిన్స్ వ్యాపారం చేసేవారు ఎంతటి ఉన్నత స్థితిలో ఉన్న వారిపై ఒక కన్ను వేసి వారిపై పోలీస్ శాఖ వారు ఉక్కు పాదం మోపవలసిన అవసరం ఉందని లక్షకు ప్రతిరోజు రూపాయి చొప్పున వడ్డీ చెల్లిస్తూ ఉంటామని అలా కొద్ది రోజులు ఇచ్చిన తర్వాత ముఠాలోని సభ్యులు మాయం అవుతున్నారని, యువతను లక్ష్యంగా చేసుకొని, వారు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదాన్ని అంటగడుతున్నారని, ఇకనైనా రాజకీయ నాయకులు ప్రభుత్వాలు వలలో యువత చిక్కుకోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఇలాంటి వ్యక్తులపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.




## గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో చెస్ పోటీలు

### కొత్తగూడెం వరంగల్ జిల్లాల స్థాయిలో నిర్వహణ

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** కొత్తగూడెంలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్ నందు ఈనెల 29వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం వరంగల్ జిల్లాల స్థాయి చెస్ పోటీలు లో నిర్వహించనున్నట్లు గీతాంజలి స్కూల్ చైర్మన్ వి. సుబ్బారావు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 30 ట్రోఫీలో తో పాటు ప్రతి క్రీడాకారుడికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేయునున్నట్లు తెలిపారు. ఇందులో 15 బాలికలకు 15 బాలురకు, అందులో అండర్ 15 అండర్ 12 అండర్ 9 విభాగంలో వారికి బహుమతులను అందజేస్తారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో జరుగుతాయని ఇంటర్నేషనల్ చెస్ ప్లేయర్ సిహెచ్ గోపికృష్ణ తెలిపారు. 9440162749 -9182225496 చరవాణి నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం అందించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ఓన్ చెస్ బోర్డ్స్ ను తమ వెంట తీసుకుని ఆదివారం ఉదయం 9 గంటల లోపు గీతాంజలి పబ్లిక్ స్కూల్ గౌతమ్ నగర్ కొత్తగూడెం రావాల్సిందిగా కోరారు. ఈ పోటీలలో ఓడిపోయినా గెలిచిన ప్రతి ఒక్కరు 5 రౌండ్లు ఆడవలసిందిగా చెస్ కోచ్ సిహెచ్. బిశ్వజిత్ కృష్ణ తెలిపారు.



## సాదా బైనామా భూభారతి దరఖాస్తుల త్వరిత పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

**సూర్యాపేట ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, మార్చి 26 :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీవోలు తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాల్సిన నిబంధనతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలుదారు నుంచే అఫిడవిట్ తీసుకునేలా జీఓ 76 జారీ చేసినట్లు తెలిపారు సాదా బైనామా ద్వారా భూముల విక్రయంలో అమ్మకందారు పేరు రికార్డుల్లో ఉండాలని పట్టా భూములకే ప్రాసెస్ చేయాలని సూచించారు భూమిపై పొజిషన్ ఉండటంతో పాటు 5 ఎకరాల లోపు భూములు కలిగిన వారికి మాత్రమే పరిష్కారం కల్పించాలని చెప్పారు నోటీసులు జారీ చేసి 30 రోజులు పూర్తైన దరఖాస్తులను పరిశీలించి పంచనామా నిర్వహించాలని ఆదేశించారు చలాన్ చెల్లింపులకు ముందు స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజులను సరిచూసుకోవాలని సూచించారు సాదా బైనామా దరఖాస్తులను వేగంగా పూర్తి చేసి అర్హులకు 13(దీ) పట్టాలు జారీ చేయాలని తెలిపారు. భూభారతి కింద పెండింగ్ దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కరించాలని కోర్టు కేసులు హైకోర్టులో ఉన్న కేసులకు సమయానికి జవాబులు ఇవ్వాలని ఆదేశించారు స్లాట్ బుకింగ్ రద్దు చేసుకున్న వారికి రీఫండ్ అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఎన్నికల పనుల్లో భాగంగా మ్యాపింగ్ ఎంట్రీలను త్వరగా పూర్తి చేయాలని ఫారమ్-6, 7 ,8 దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని చెప్పారు మరణించిన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలని సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి సూపరింటెండెంట్లు సాయిగౌడ్ శ్రీలత సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## మాల్సూర్ జ్ఞాపకాలు మరువలేము

**సూర్యాపేట,ఆర్గాన్ న్యూస్,మార్చి 26:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఇండ్ల మాల్సూర్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మోతే మండల కేంద్రంలో మాల్సూర్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన ఉద్యమంలో మాల్సూర్ పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. తుపాకి పట్టి దొరలు, భూస్వాములు, జాగీర్దారులు, నిజాం ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న విప్లవ యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. దళ కమాండర్‌గా పనిచేసిన మాల్సూర్ మహారాష్ట్రలోని జాన్నా జైలులో శిక్ష అనుభవించారని తెలిపారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతరంగు పులుమ-ుతున్నాయని ఆరోపిస్తూ, ఇది అమరవీరుల త్యాగాలకు ద్రోహమని విమర్శించారు. దేశంలో మతసామరస్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, లౌకికవాదులు, ప్రజాస్వామిక శక్తులు కలిసి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్ సిపిఎం జెండాను ఆవిష్కరించారు. మండల కమిటీ సభ్యులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పగిలిన డ్రైనేజీ పైపులు

- రోడ్డుపైకి మురుగునీరు
- అధికారుల తీరుపై భారత రాష్ట్ర సమితి బడంగ్ పేట అధ్యక్షులు రామిడి రామిరెడ్డి

**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** బడంగ్ పేట సర్కిల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఆరు నెలలుగా మురుగునీరు ప్రవహిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మురుగు నీటి పారకంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు చేసిన వారిలో కదలిక రావటం లేదని భారత రాష్ట్ర సమితి బడంగ్ పేట అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. దాదాపు 6 నెలలుగా రాజీవ్ గృహకల్ప లో భూగర్భ డ్రైనేజీలు పగిలి రహదారులపై వరదల నీరు ప్రవహిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని దీనిపై అనేకసార్లు బడంగ్ పేట శానిటేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయిందని మురుగునీరు ఇళ్ల మధ్యన చేరడంతో దోమల బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మురుగునీటి సమస్యకు పరిష్కారం లేనియెడల స్థానిక ప్రజలతో కలిసి బడంగపేట జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ముందు దివ్యాంగులు.. ఆ తరువాతే ఎవరైనా..!

- రాష్ట్రంలో ప్రవేశపెట్టే ఏ పథకమైనా ముందు దివ్యాంగులకు అమలు చేసిన తర్వాతే ఇతర వర్గాలకు చేయాలి.
- టి ఆర్ పి (తెలంగాణ రాజ్యాధికార పార్టీ) ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**రంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, మార్చి 26:** ఉదారంగా దివ్యాంగులకు పథకాలు అమలు చేసిన తర్వాతనే ఇతర వర్గాలకు అమలు చేయాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ( టీఆర్పి ఎమ్మెల్సీ ) తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం నాడు ఇందిరా పార్క్ వద్ద జరిగిన దివ్యాంగుల మహా ధర్నా కార్యక్రమంలో ఆయన తన సంపూర్ణ మద్దతును తెలిపారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ దారుణాతి దారుణంగా ఈ ప్రభుత్వం దివ్యాంగులను చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని, దివ్యాంగుల సమస్యలపై మాట్లాడుదామని ఒక ఎమ్మెల్సీగా తాను మైకు తీసుకోగానే మైక్ కట్ చేశారని, మైకులు కట్ చేయగలరు గాని, మా సమస్యల గొంతుకలను కట్ చేయలేరని అన్నారు ఇకనైనా ప్రభుత్వం దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఆ దిశగా పరిష్కారం వెతకకపోతే దివ్యాంగులతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కలిసి ఉద్యమాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారప రాజు రామ్చందర్ రావు మాట్లాడుతూ దివ్యాంగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు వారు చేసే పోరాటానికి భారతీయ జనతా పార్టీ మద్దతు ఇస్తుందని అన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారిని విస్మరించడం ఆ పార్టీ మోసపూరిత విధానానికి నిదర్శనం అనే దుయ్యబట్టారు. దివ్యాంగుల హక్కుల సాధనలో వారు చేస్తున్న ధర్మపోరాటానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, మహమ్మద్ మున్నా, వికలాంగుల సంక్షేమ శాఖ మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, సిపిఎం నాయకులు కూనమనేని సాంబశివరావు, బీసీ సంఘం నాయకులు నర్సింగరావు రోజా, వికలాంగుల సంఘం నాయకులు కొల్లి నాగేశ్వరరావు, గిద్దె రాజేష్, నాగభూషణం, షేక్ నయీమ్, ఎల్ రమణ, విమలక్క, వివిధ జిల్లాల నుండి చెవిటి మూగ, ఆర్థో, బ్లైండ్ యువతి యువకులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆసాంతం మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాసు దేవ రెడ్డి వికలాంగులకు మద్దతుగా తన సంఘీభావం ప్రకటించేందుకు చివరి వరకు దీక్షా శిబిరంలో కూర్చున్నారు.

## అసెంబ్లీ సాక్షిగా మహిళలను అవమానించారు

**మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కోఆర్డినేటర్ బావోజు సిద్దేశ్వర చారి**



**రంగారెడ్డి ప్రతినిధి ఆర్గాన్ న్యూస్ మార్చి 26:** ఇప్పపువ్వు సారా బ్రాండ్ కు ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ శాసనసభలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ బావోజు సిద్ధేశ్వర చారి అన్నారు. గురువారం నాడు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాకేష్ రెడ్డి శాసనసభలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని, ఆయన డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీని బిజెపి శాసనసభ్యులు అవమానించారని ఇలా అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని అన్నారు. బిజెపి శాసనసభ్యులు రాకేష్ రెడ్డి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యానించడం దురదృష్టకరమని, ఇందిరాగాంధీని అవమానించడం అంటే మొత్తం మహిళా సమాజాన్ని అవమానవర్చడమేనని ఇందిరా ఉక్కు మహిళ, దుర్గామాతగా వాజ్ ఫాయ్ అభివర్ణించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పపువ్వు ఆదివాసుల ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తాయని ఆయుర్వేదంలో ఇప్పపువ్వు ఔషధ గుణాల ప్రస్తావన ఉందని మధుమేహం అల్సర్లు క్యాన్సర్ వంటి వాటికీ ఔషధంగా ఉపయోగపడే ఇప్పపూలు ఆర్థిక వనరుగా మలుచుకోవాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే భారతీయ జనతా పార్టీకి మింగుడు పడక మా నాయకురాల్ని అవమానపరిచారని ఇకనైనా రాకేష్ రెడ్డి తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సిద్దేశ్వర చారి హెచ్చరించారు.

# 28న చలో హైదరాబాద్

**తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం. రేవతి కల్యాణి**



**మేడ్చల్ :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వం-ర్లకు రూ.18 వేలులు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం నేషనల్ హెల్త్ మిషన్ కు సరిపడా నిధులు కేటాయించాలని, పారితోషికాలు ప్రతి నెల చెల్లించాలని కోరుతూ, ఈ నెల 28 న నిర్వహించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కల్యాణి పిలుపు నిచ్చారు. గురువారం ఆమె ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారనీ, వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని, నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీరికి కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదని, అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా నేటికీ వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు రూ. 50 లక్షల ఇన్సూరెన్స్, 50 వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లిస్తామని తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లోనే పెట్టారని, వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా చెల్లించడం లేదని ఆమె ఆక్రోశం వెలి బుచ్చారు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ఇంకా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కు నిధులు పెంచాలని కోరుతూ ఆశా వర్కర్లు ఈ నెల 28 దిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని దీనిని జయప్రదం చేయాలని రేవతి కల్యాణి కోరారు.

## వరి, మొక్కజొన్న పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**సీపీఎం డిమాండ్**



**కారేపల్లి :** రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు సరైన ధర దక్కేలా మండల వ్యాప్తంగా తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సింగరేణి మండల తహసిల్దార్‌కు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ... పత్తి, మిర్చి పంటలు నష్టపోవడంతో రైతులు ప్రత్యామ్నాయంగా వరి, మొక్కజొన్న పంటలను విస్తృతంగా సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం పంట చేతికి వచ్చే సమయంలో దళారీల దోపిడీకి గురి కాకుండా ప్రభుత్వం ముందుకు వచ్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. వరి పంటకు మాత్రమే కాకుండా మొక్కజొన్నకు కూడా బోనస్ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని విమర్శించారు. పంటలు కోత దశలో ఉన్న ఈ కీలక సమయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, పాసిని నాగేశ్వరరావు, ఈసం వెంకటేశ్వర్లు, అరేం రవి, భూక్య మల్సూర్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## అనుమతి లేని వారాహి హాస్పటల్

**ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**

**తొర్రూర్ :** ప్రభుత్వ అనుమతి లేకుండానే పెద్దవంగర మండల కేంద్రంలో నడుస్తున్న వారాహి ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండానే ఒక ఆర్ఎంపి వైద్యుడు వారాహి హాస్పిటల్ నడిపిస్తున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఆసుపత్రి పై వైద్యాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. వారాహి హాస్పిటల్ పేరుతో భవనాన్ని ఏర్పాటు చేసి బెడ్స్, పరుపులు వేసి రోగులకు చికిత్సలు చేస్తున్నారని, ఈ హాస్పటల్ కు వైద్య ఆరోగ్య శాఖ నుండి ఎలాంటి అనుమతి, రిజిస్ట్రేషన్ లేదని అంటున్నారు. ఆర్.ఎం.పి డాక్టర్ పేద ప్రజలే లక్ష్యంగా చేసుకొని చికిత్స చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిబంధనకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆర్ఎంపి పై జిల్లా డిఎంహెచ్ఓ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. వైద్యం అనేది రోగి యొక్క సమస్యను బట్టి అన్ని రకాల పరీక్షలు ల్యాబ్ లో చేసి సరైన పద్ధతిలో వైద్యం అందించాలి. ఇలాంటి ఆర్ఎంపీలతో నడుస్తున్న హాస్పటల్ ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంటుంది. వెంటనే జిల్లా వైద్యాశాఖ అధికారి తనిఖీ చేసి హాస్పటల్ ను సీజ్ చేసి వెంటనే ఆర్ఎంపి పై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్

**కారు ఢీకొని పలువురికి గాయాలు**

**కామారెడ్డి, మార్చి 26 :** మద్యం మత్తులో ఒక వ్యక్తి కారును రాంగ్ రూట్‌లో నడిపి.. పలువురు గాయపడేందుకు కారణమయ్యాడు. స్థానికులు అతడిని పోలీసులకు అప్పగించారు. అతడిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కామారెడ్డి కొత్త బస్టాండ్ రోడ్డులో గురువారం ఉదయం కారును రాంగ్ రూట్‌లో నడిపి డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. స్థానిక జయ ఆసుపత్రి ముందు నిలిపి ఉంచిన వాహనాలను తన కారుతో ఢీ కొట్టాడు. అనంతరం బైక్‌పై వెళ్తున్న జంటను ఢీ కొట్టి.. పార్క్ చేసిన మూడు బైక్‌పైకి కారును వేగంగా నడిపాడు. అలాగే రెడ్డి టిఫిన్ సెంటర్ వద్ద ఆగి ఉన్న అంబులెన్స్‌ను సైతం ఢీ కొట్టాడు. దాంతో కారు వేగం తగ్గింది. ఈ ఘటనలో గాయపడిన వారిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని పోలీసులకు బాధితులు విజ్ఞప్తి చేశారు.



## శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

**ఉప్పల్ :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో 57వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి బొంతు రామ్మోహన్, చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు కలిశారు. వారికి శుభలేఖ అందజేసి, స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన బొంతు దంపతులు, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జౌండ్లా సంజీవరెడ్డి, సభ్యులు జౌండ్లా సత్తిరెడ్డి, జౌండ్లా బాలరెడ్డి, దొంతులపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబుదాబిపై ఇరాన్ మిస్సైల్ దాడి

**శకలాలు తగిలి ఇద్దరు మృతి**

**అందులో ఒకరు భారతీయుడిగా గుర్తింపు**

**టెహ్రాన్, మార్చి 26 :** ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం 27వ రోజుకు చేరుకుంది. ఇరాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా వెనకడుగు వేసినా.. ఇజ్రాయెల్ మాత్రం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌తో పాటు అరబ్ దేశాలపై కూడా ఇరాన్ మిస్సైల్స్, డ్రోన్ల దాడులు చేస్తోంది. గురువారం అబుదాబిపై ఇరాన్ బాలిస్టిక్ మిస్సైల్‌ను ప్రయోగించింది. అబుదాబి ఆ మిస్సైల్‌ను గాల్లోనే పేల్చేసింది. అయితే, మిస్సైల్ తాలూకా శకలాలు మీద పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఒకరు భారతీయుడు కాగా.. మరొకరిని పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ది అబుదాబి మీడియా ఆఫీస్ ఈ సంఘటపై స్పందించింది. ఈ మేరకు గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా బాలిస్టిక్ మిస్సైల్‌ను అడ్డుకుంది. ఈ నేపథ్యంలోనే శకలాలు మీద పడి ఇండియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోయారు'అని పేర్కొంది. కాగా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా మృతి చెందిన భారతీయుల సంఖ్య ఏడుకు చేరింది. ఇరాన్ ప్రయోగిస్తున్న మిస్సైల్స్, డ్రోన్లను యూఏఈ ఏయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ఇప్పటి వరకు 372 బాలిస్టిక్ మిస్సైల్స్, 15 క్రూయిస్ మిస్సైల్స్, 1,826 యూఈవీలను యూఏఈ ఏయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసం చేసింది.యుద్ధం విషయంలో వెనక్కు తగ్గిన ట్రంప్ ఇరాన్‌కు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాతో ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఓ వైపు ఒప్పందం కోసం ప్రయత్నిస్తూనే.. బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.

# జవహర్ నగర్ మురికివాడల్లో ఇబ్బందులు పడుతున్న బాలలు



## చిల్కానగర్‌లో రూ.1 కోటి వ్యయంతో అజ్మత్ నగర్ కల్వర్టు పూర్తి

### రెండు మూడు రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి : బన్నాల గీత

**ఉప్పల్ :** చిల్కానగర్ డివిజన్ పరిధిలోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలాపై రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన కల్వర్టు పనులు పూర్తయ్యాయి. మరో రెండు మూడు రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తయిన పనులను పరిశీలించిన ఆమె, కల్వర్టు నుండి దిగే సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే, సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కల్వర్టు నిర్మాణంతో సికింద్రాబాద్ వైపు నుంచి కళ్యాణ్‌పురి మీదుగా చిల్కానగర్, బోడుప్పల్ ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు, అలాగే కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బంటి గౌడ్, శ్యామ్, ఆజాద్, శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిశేష్ రాథోడ్, విశాతత్ ఎన్‌క్లేవ్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, గోపాల్ రావు, హనుమంతు రావు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

- బాలల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉంది
- స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వారి సమస్యలు పరిష్కరించాలి
- బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు చందన, సరితల ఆదేశం



**మేడ్చల్ :** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ తదితర మురికివాడల్లో నివసిస్తున్న పిల్లలను బాల కార్మికులు , బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్మెంట్, డ్రాపౌట్స్ లాంటి అన్ని రకాల సమస్యల నుంచి కాపాడడమే కాకుండా, వారి హక్కులను కాపాడి, సౌకర్యాలు కల్పించేందుకు, వారికి బంగారు భవిష్యత్తును అందించడానికి జిల్లా యంత్రాంగం మొత్తంగా కలిసి కట్టుగా చర్యలు చేపట్టాలనీ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు చందన అన్నారు. గురువారం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏ ర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు సరిత, చంద నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమీషన్ సభ్యులు చందన మాట్లాడుతూ, ఇటీవల తాము జవహర్ నగర్ సందర్శించడం జరిగిందని, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో దాదాపు 100 కాలనీలు ఉన్నాయని, ఆ కాలనీలలో గరిష్టంగా అన్నీ మురికివాడలేనని, అక్కడ పిల్లలకి కనీసం విద్య అందించలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ పిల్లలకి, పెద్దలకి సరైన ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో లేవని, పిల్లలకు కనీస విద్య కూడా అందడం లేదని, ఈ పిల్లలకి మనం అందించాల్సిన కనీస సౌకర్యాలు కూడా అందించలేకపోతున్నామని బాధను వ్యక్తం చేశారు. ఈ సమస్యలను మొదటి ప్రాధాన్యత ఇచ్చి, ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుంటూ ముందుకు వెళ్దామని సూచించారు. బాలల హక్కుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడానికి ముందుకు వస్తే ఆ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు గాను ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో, ఆ పిల్లలు మన పిల్లలే అనే ఆలోచనతో పని చేస్తే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించగలమన్నారు. అక్కడ ఉంటున్న పిల్లల వివరాలను సేకరించి అందులో స్కూలుకు వెళ్లని పిల్లల వివరాలను, స్కూలు మానేసిన పిల్లల వరాలను తనకు అందించాలని ఆమె సూచించారు. అదేవిధంగా అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, వారి ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా, అక్కడి పిల్లలకు కనీసం ఆధార్, బర్త్, కాస్ట్ సర్టిఫికేట్లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారి కోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అందించాలని కమిషన్ కీసర ఆర్.డీ.ఓ ను కోరారు. బాల కార్మికులు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్మెంట్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించాలనీ కోరారు. అందుకుగాను ఏ విధంగా ముందుకువెళితే సమస్యలను పరిష్కరించగలమో అధికారులు వారి వారి అభిప్రాయాలను సలహాలను తెలియజేయాలన్నారు. అక్కడ చైల్డ్ లేబర్ చాలా మంది ఉన్నారని లేబర్ డిపార్ట్మెంట్ వారిని గుర్తించి వివరాలు అందించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ తరహాలో ఇప్పుడు కూడా ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. అవసరమైతే కమీషన్ ఛైర్మన్ ద్వారా సంబంధిత అధికారులకు, ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి వారి సహాయ సహకారాన్ని కూడా కోరుతామన్నారు. జి.హెచ్.ఎం.సి, రెవెన్యూ, పోలీసు, విద్యా, వైద్య, లేబర్, మహిళ శిశు సంక్షేమ శాఖలు అన్ని సమన్వయంతో పని చేసి జవహర్ నగర్ లోని మురికివాడల పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని కోరారు. అందుకుగాను తమ వంతు సహకారం అన్ని వేళల, అన్ని విధాల అందిస్తామని సభ్యులు వెల్లడించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, జవహర్ నగర్ సమస్యను ఒక స్పెషల్ డ్రైవ్ ద్వారా అన్ని శాఖల సమన్వయంతో తప్పకుండా పరిష్కరిస్తామని, అందుకు అవసరమైన పూర్తి సహకారాన్నీ అన్ని శాఖల నుంచి తీసుకొని విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ చంద్రావతి, కీసర ఆర్డీఓ రాజేష్, డీఈఓ విజయ కుమారి, డిడబ్ల్యూఓ శారద, పోలీసు, లేబర్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

### యూ-టర్న్ మూసివేతపై స్థానికుల డిమాండ్

**ఉప్పల్ :** మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఎన్ఎఫ్‌సీ రోడ్‌లో గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ–టర్న్‌ను మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కుషాయిగూడ సీఐ రాజు, పోలీస్ సిబ్బందితో కలిసి మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎఫ్‌సీ రోడ్‌లో గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ–టర్న్ కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అదే విధంగా తిరుమల నగర్ కమాన్ వద్ద, వెంకటేశ్వర నగర్ చౌరస్తా వద్ద, ఇంద్రనగర్ ఫేజ్–2 కమాన్ వద్ద, వసుంధర కాలేజ్ సమీపంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోజువారీగా భారీగా రద్దీ ఉండే ఈ ప్రాంతాల్లో ప్రజల భద్రత దృష్ట్యా తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లింగారెడ్డి, మల్లేష్ గౌడ్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల బియ్యం ఒకే సారి పంపిణీ

- ఏర్పాట్లలో జిల్లా సివిల్ సప్లయ్ శాఖ
- ఏప్రిల్ నెలంతా అందుబాటులో
- సద్వినియోగం చేసుకోవాలి : డీ.ఎస్.వో శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ :** జిల్లాలో మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకే సారి వినియోగదారులకు అందించేందుకు జిల్లా పౌర సరఫరాల శాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా, ఏప్రిల్ 1 నుంచి 30 వరకు జిల్లాలోని 619 రేషన్ షాపుల్లో బియ్యాన్ని అందుబాటులో ఉంచనుంది. ఏప్రిల్ మాసం బియ్యాన్ని రేషన్ షాపులకు సరఫరా చేసేందుకు ఇప్పటికే చర్యలు మొదలు పెట్టింది. ఏప్రిల్, మే, జూన్ మూడు మాసాలకు చెందిన కోటాను ఒకే సారి వినియోగదారులకు పంపిణీ చేయనుంది. ఇంతకు ముందు వానాకాలంలో కూడా ఇలాగే మూడు నెలల గాసం ఒకే సారి ఇచ్చిన కేంద్రం ఈ సారి కూడా వేసవికి ముందే రేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. వేసవిలో పేదలకు పనులు, దొరికీ దొరకక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున మూడు నెలల రేషన్ ను ముందే ఇవ్వాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడంతో సివిల్ సప్లయ్ శాఖా అందుకు తగిన ఏర్పాట్లు చేస్తోంది.

### మేడ్చల్ జిల్లాలో 6,45,442 రేషన్ కార్డులు:

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 6,45,442 రేషన్ కార్డులు న్నాయి. ఇందులో, ఆహార భద్రత కార్డులు 6,27,803, అంత్యోదయ కార్డులు 17,537, అన్నపూర్ణ కార్డులు 102 లున్నాయి. అలాగే, రేషన్ షాపులు 619 ఉ ండగా, వీటన్నిటిలో కలిపి 22,17,063 మంది వినియోగ దారులున్నారు. వీరిలో ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల బియ్యం చొప్పున మూడు నెలలకు 18 కిలోలు అందజేస్తారు. ఈ లెక్కన అందరికి కలిపి మూడు నెలలకు గాను 40,892 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం. ఈ బియ్యాన్ని వినియోగదారులకు పంపిణీ చేసేందుకు జిల్లా సివిల్ సప్లయ్ శాఖ ఏర్పాట్లలో నిమగ్నమైంది. అందుకు గాను జిల్లాలోని గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని తరలించే పనిలో పడింది. మేడ్చల్ జిల్లాలో మొత్తం ఆరు బియ్యం నిలువ గోదాములు న్నాయి. ఇవి మేడ్చల్ , జీడిమెట్ల, కీసర, ఘట్కేసర్, రామాంతపూర్, కప్రా లలో ఉన్నాయి. వీటిలో దాదాపుగా 12 నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిలువ చేసే సామర్థ్యం ఉంది. జిల్లాకు మూడు నెలలకు కలిపి మొత్తం 40,892 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉ న్నందున వచ్చిన బియ్యాన్ని వచ్చినట్టు రేషన్ షాపులకు తరలించేందుకు ఏర్పాట్లు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- లక్ష్మీపురం సర్పంచ్ నల్ల ఆంజనేయులు
- గ్రామంలో హెల్మెట్లు పంపిణీ

**దంతలపెల్లి :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ నల్ల ఆంజనేయులు కోరారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ప్రమాదాల బారిన పడకూడదనే ఉద్దేశంతో లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ నల్ల ఆంజనేయులు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవద్దని అన్నారు. ఒక కుటుంబంలో పెద్ద ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరు మానసికంగా, ఆర్థికంగా అన్ని రకాలుగా నష్టపోతారన్నారు. వారి కుటుంబంలో ఉన్న అందరి జీవితాలు ఆగమయితాయని, ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ యువకులు పాల్గొన్నారు.



## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

**పెద్దవంగర :** పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శభారిష్ ను మండల బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచలతో కలిసి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచిన కొన్ని గ్రామాలల్లో సిసి రోడ్లు, మహిళ సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాలు, మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లను చిన్న చూపు చూస్తూ వారికీ ఎలాంటి సహకారం అందించడం లేదని అన్నారు. బిఆర్ఏస్ సర్పంచ్ లు వున్నా గ్రామాలలో పనులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చెయ్యాలని కోరారు. మండల కేంద్రంలో నిర్నిస్తున్న ప్రభుత్వ కార్యాలయం త్వరగా నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీరాం సుధీర్, సర్పంచ్లు గూగులోతు పటేల్ నాయక్, కాసాని హరీష్, కుందూరు వెంకన్న, దంతలపల్లి పరశురాములు, గూగులోతు కవిత యాకన్న, పానుగోతు కవిత ప్రదీప్, ఉపసర్పంచ్ జాటోతు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ విల్లే ప్రీ స్కూల్‌లో శ్రీరామనవమి వేడుకలు

**కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి ఈనాడు కాలనీలోని లిటిల్ విల్లే ప్రీ స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల విద్యార్థులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు మరియు హనుమంతుని వేషధారణలో వచ్చి అందరినీ ముగ్ధులను చేశారు. చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు రామాయణంలోని ఘట్టాలను ప్రదర్శించడంతో పాటు, భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేసి సందడి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష- రైతు భవిష్యత్తుకు రక్ష.!

- భూమి ఆరోగ్యంగా వుంటేనే రైతు ఆనందంగా వుంటాడు
- భూసార పరీక్షలతోనే రైతు భవిష్యత్‌కు భద్రత

**హైదరాబాద్ :**

రైతు జీవితం భూమిపై ఆధారపడిన జీవితం. భూమిలో జీవం ఉంటేనే పంటకు ప్రాణం ఉంటుంది. పంట బాగుంటేనే రైతు బాగుంటాడు. దేశానికి అన్నం దొరుకుతుంది. కానీ దురదృష్టకరం ఏమిటంటే, రైతుకు మట్టిలో శక్తి మిగిలి ఉందో లేదో తనకు తెలియక వ్యవసాయాన్ని కష్టంగా కొనసాగిస్తున్నాడు. పలువురు రైతులు అధిక దిగుబడి కోసం అధికంగా రసాయన ఎరువులు వాడుతున్నారు. పంటలు కోతకాకముందే భూమి అస్తిత్వాన్ని కోల్పోతోంది. శతాబ్దాలనాటి శక్తివంతమైన నేలలు నేడు చౌడు భూములుగా మారిపోతున్నాయి. ఇది కేవలం పంటల దిగుబడిపై ప్రభావం చూపడం కాదు, భవిష్యత్తు తరాలకు భూమిని ఉ పయోగించలేనంతగా మారుతున్నాయి. మానవ ఆరోగ్యానికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతోంది. ఇలాంటి స్థితిలో శాస్త్రీయంగా తీసుకోవాల్సిన తొలి మెట్టు -- భూసార పరీక్ష.

### భూమికి పరీక్ష అవసరం

మనిషి అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకుంటారు. అలానే భూమికి ఆరోగ్య సంబంధ సమస్యలు ఉ న్నప్పటికీ రైతులు దానిని గుర్తించలేక సాగు కొనసాగిస్తున్నారు. భూమిలో ఏ పోషకాలు తక్కువ? ఏవి ఎక్కువ? నేల పీహెచ్ స్థాయి ఎంత? చౌడు శాతం ఎంత? వంటి విషయాలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షే మార్గం. దీని ద్వారా భూమి ఆరోగ్య స్థితి తెలుసుకోవడానే కాక మట్టిలోని , నత్రజని ఫాస్పరస్, పొటాష్, వంటి ప్రధాన పోషకాలు ఇతర సూక్ష్మ పోషకాలు, సున్నం శాతం, మట్టిలో జీవకణాల స్థితి వంటి అంశాలు ఈ పరీక్షలో తేలుతాయి. దీని ఆధారంగా సరైన ఎరువులు, సరైన మోతాదులు రైతుకు సూచించబడతాయి. దీని ఫలితంగా: వ్యయం తగ్గుతుంది,దిగుబడి పెరుగు తుంది, భూమి ఆరోగ్యంగా మారుతుంది,పంటల నాణ్యత మెరుగవుతుంది,భవిష్యత్ కోసం భూమి సంరక్షించబడుతుంది

### మట్టి నమూనా సేకరణలో సూచనలు:



- పొలంలో ఎరువులు వేసిన తర్వాత నెల రోజుల వరకు మట్టి సేకరించవద్దు. పంటకు నీరు పెట్టిన తర్వాత, నీడపడే ప్రదేశాలు, ఎరువుల కుప్పలున్న చోట, గట్లు, చెట్ల వద్ద మట్టి నమూ నాలు తీయరావద్దు.
- ఖరీఫ్ సీజన్‌లో పంట సాగు చేయక ముందు భూసార పరీక్షలకు మట్టి నమూనాలు సేకరించాలి.
- పొలంలో వీ ఆకారంలో 15–20 సెంటీ మీటర్ల లోతున పారతో గుంత తీసి అందులో పై పొర నుంచి కింద వరకు ఒక పక్కగా మట్టిని సేకరించాలి.
- పొలంలో మొత్తంగా 8–10 చోట్ల సేకరిం చిన మట్టిని ఒక చోట చేర్చి బాగా కలిపి నాలుగు భాగాలు చేయాలి. అందులో ఎదుటి భాగాలను మాత్రమే తీసుకోవాలి. ఈ విధంగా మట్టి అరకిలో వచ్చే వరకు చేస్తూ ఉండాలి.
- ఇలా సేకరించిన మట్టిలో రాళ్లు, గడ్డివేర్లను వేరు చేసి నీడలో అరబెట్టాలి.
- మట్టి బాగా ఆరిన తర్వాత ప్లాస్టిక్ బ్యాగ్‌లో గానీ పాలిథిన్ కవర్‌లో గానీ నింపి రైతు వివరాలు రాసి భూసార పరీక్ష కేంద్రాలకు పంపాలి.
- మట్టి సేకరణకు స్థానిక భూసార కేంద్రం సిబ్బంది సాయం తీసుకుంటే వారు రైతు పొలం వద్ద మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపుతారు

పండ్ల తోటల కోసం మట్టి నమూనా:

- 1--2 మీటర్ల లోతు వరకు గుంట త్రవ్వి ప్రతి అడుగుకు నమూనా విడిగా సేకరించాలి.
- ఎక్కడైనా గట్టి పొరలు ఉంటే, వాటి లక్షణాలను వేరుగా పేర్కొనాలి.
- పండ్ల తోట భూసార పరీక్ష అని స్పష్టంగా నమూనాపై రాయాలి.

మట్టి నమూనాతో పంపవలసిన సమాచారం :

- రైతు పేరు, గ్రామం, సర్వే నంబర్, మండలం
- ప్రస్తుతం సాగు చేసిన పంట ఉ వాడిన ఎరువులు
- తదుపరి వేసే పంట వివరాలు
- నేలలో గమనించిన సమస్యలు
- నీటి లభ్యత/ఎలుక్ట్రికల్ కనెక్టివిటీ
- తనిఖీ కావాల్సిన పరీక్షలు: (సాధారణ / చౌడు / పండ్ల తోట)
- ఈ మట్టిను సమీపంలోని వ్యవసాయ శాఖ భూసార పరీక్షా కేంద్రంకు పంపాలి వాటితో పాటు కొన్ని ప్రభుత్వం ఆమోదం పొందిన ప్రైవేట్ ల్యాబ్ లలో , కృషి విజ్ఞాన కేంద్రాలలో, వ్యవసాయ విశ్వవిద్యాలలో లో కూడా భూసార పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి
- "పంటలో పోషకాలు పెంచాలంటే, భూమిలో పోషకాలను గుర్తించాలి. మట్టిని అర్థం చేసుకున్న రైతు కష్టాన్ని విజయంగా మార్చగలడు!"

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు

కేంద్ర ప్రభుత్వం 2015లో "సాయిల్ హెల్త్ కార్డ్" పథకం ప్రారంభించింది. లక్షలాదిమంది రైతులకు మట్టిలోని పోషక స్థాయులను తెలిపే హెల్త్ కార్డుల ను అందించింది. కానీ పథకం ప్రారంభించి నేటికి దాని ప్రభావం ఆశించినంతగా కనిపించకపోవడానికి కారణం -- అవగాహన లోపం, వ్యవస్థాపక బలహీనత, భూసార పరీక్షా కేంద్రాల సరిగా పని చేయకపోవడం. రాష్ట్రప్రభుత్వాలు కూడా భూసార పరీక్షలపై క్షేత్ర స్థాయిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి ఇవి ఎంత వరకు సత్ఫలితాలను కల్పిస్తాయో చూడాలి. రైతులు భూసార పరీక్షలను వర్షాధార భూములలో అయితే 3 సంవత్సరాల కోకసారి, నీటి వసతి ఉన్న భూములలో అయితే 3 పంటలకొక సారి చేయించుకోవడం మంచిది ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభానికి ముందు అలాగే ఏదైన భూమిని మొదటి సారి సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవడం తప్పని సరి భూమి బాగుంటే రైతు బాగుంటాడు.. రైతు బాగుంటే దేశం బాగుపడుతుంది. భూమి బాగుండాలంటే భూసారలిపరీక్ష తప్పనిసరిలి. సారవంతమైన భూమే రైతు ఆర్థిక ప్రగతికి మూలం

– జి. అజయ్ కుమార్
వ్యవసాయ నిపుణులు

# హర్మూజ్‌లో నౌకలకు ఇరాన్ 'టోల్ ఫీజులు'



**హర్మూజ్:** పశ్చిమాసియాలో చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని భారత్ సహా ఐదు మిత్ర దేశాల కోసం తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే నౌకల నుంచి ఇరాన్ రివల్యూషనరీ గార్డులు అనధికా రికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు తాజాగా బయటికొచ్చింది. ఇందుకోసం 'టోల్ బూత్' వ్యవస్థను నడుపుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు షిప్పింగ్ న్యూస్ వెబ్‌సైట్ లాయిడ్స్‌లిస్ట్ సంచలన విషయాలను వెల్లడించింది. మార్చి 13 నుంచి ఈ ఫీజులను అమలుచేస్తున్నట్లు తెలిపింది. ఐఆర్‌జీసీ నిర్దేశించిన టోల్ సిస్టమ్ నిబంధనలు పూర్తి చేసి ఇప్పటివరకు 26 నౌకలు హర్మూజ్‌ను దాటినట్లు పేర్కొంది. ఇందుకోసం ఆయా నౌకలు సంబంధిత పత్రాలు సమర్పించి, క్లియరెన్స్ కోడ్‌లు పొందినట్లు తెలిపింది. అంతేగాక, ఈ నౌకలు సాధారణ మార్గాల్లో ప్రయాణించలేదని లాయిడ్స్‌లిస్ట్ ఇంటెలిజెన్స్ డేటా వెల్లడించింది. ఇరాన్ అధికారులు అనుమతించిన మార్గాల్లోనే ఇవి వెళ్లాయని చెప్పింది. మార్చి 15 నుంచి హర్మూజ్‌లోని సాధారణ రూట్‌లో ఒక్క నౌక కూడా ప్రయాణించినట్లు ట్రాకింగ్‌లో తేలలేదని పేర్కొంది. ఉద్రిక్తతల తర్వాత నుంచి గురువారం నాటికి భారత్‌కు వచ్చే ఐదు నౌకలు హర్మూజ్‌ను సురక్షితంగా దాటాయి. వీటిల్లో మూడు ఇప్పటికే దేశీయ పోర్టులకు చేరుకోగా.. రెండు నౌకలు జగ్ వసంత్, పైన్ గ్యాస్ ఈ వారాంతానికి భారత్‌కు రానున్నాయి. అయితే, మన నౌకలు కూడా టోల్ చెల్లించాయా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇరాన్ విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనలోనూ దీని గురించి ప్రస్తావించలేదు. వాస్తవానికి హర్మూజ్‌ను దాటేందుకు నౌకల నుంచి ఇరాన్ 2 మిలియన్ డాలర్ల (రూ. 18 కోట్లు) చొప్పున ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. కానీ, వీటిని భారత్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయం ఖండించింది. అవి పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఫీజులకు సంబంధించి కొందరు వ్యక్తులు చేస్తోన్న ఆరోపణలకు, ఇరాన్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని వివరణ ఇచ్చింది. ఆ సమయంలో భారత్ కూడా వీటిని తోసిపుచ్చింది. కానీ, తాజాగా షిప్పింగ్ న్యూస్ వెబ్‌సైట్ వార్త రావడంతో దీనిపై గందరగోళం నెలకొంది. భారత్ సహా చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ నౌకలు హర్మూజ్ మీదుగా వెళ్లొచ్చని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. దీంతో హర్మూజ్ జలసంధికి ఇరువైపులా చిక్కుకుపోయిన భారత్ నౌకలు సరకులతో తమ గమ్యస్థానాలు చేరేందుకు మార్గం సుగమమైంది.



## భారత్ నౌకలకు హర్మూజ్‌లో అనుమతి

### ప్రకటించిన ఇరాన్

**టెహ్రాన్, మార్చి 26 :** భారత్ సహా తమ మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. ఈ విషయాన్ని ముంబయిలోని ఇరాన్ కాన్సు లేట్ జనరల్ కార్యాలయం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. "మేము హర్మూజ్ నుంచి ప్రయాణించేందుకు మిత్ర దేశాలకు అనుమతులు ఇస్తున్నాం. వీటిలో చైనా, రష్యా, భారత్, ఇరాక్, పాకిస్థాన్ ఉన్నాయి" అని అరాగ్చీ ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో హర్మూజ్ జలసంధికి ఇరువైపులా చిక్కుకుపోయిన భారత్ నౌకలు సరకులతో తమ గమ్యస్థానాలు చేరేందుకు మార్గం సులువైంది. ఇప్పటికే ఐదు గ్యాస్ ట్యాంకర్లు హర్మూజ్ వద్ద అనుమతుల కోసం ఎదురుచూస్తున్నట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ నిర్ణయంతో వీటి ప్రయాణంపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరిన్ని నౌకలు కూడా భారత్‌లోని గమ్యస్థానాలకు చేరవచ్చు. ఇరాన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న దౌర్జన్యాలకు మద్దతు ఇవ్వమని తేల్చిచెప్పిన దేశాల నౌకలు మాత్రమే హర్మూజ్‌లో ప్రయాణించవచ్చని ఇప్పటికే ఇరాన్ వెల్లడించిన విషయం తెలిసిందే. మరోవైపు హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలపై టోల్ విధించే అంశంపై చట్టం చేసేందుకు ఇరాన్ పార్లమెంట్ పనిచేస్తోందని 'బ్లూమ్‌బెర్గ్' తన కథనంలో పేర్కొంది. ఈ టోల్ విధించినందుకు బదులుగా ఆయా నౌకలకు ఇరాన్ భద్రత కల్పిస్తూ హర్మూజ్‌ను దాటించనున్నట్లు తెలిపింది. ఈమేరకు బ్లూమ్‌బెర్గ్ ఇరాన్ అధికారిక ఫార్స్ న్యూస్ ఏజెన్సీని ఉటంకిస్తూ కథనంలో పేర్కొంది.

## పశ్చిమాసియా ఘర్షణల వేళ.. రష్యా నుంచి ఇరాన్‌కు డ్రోన్లు..




**రష్యా :** అమెరికా-ఇజ్రాయెల్‌తో యుద్ధం చేస్తోన్న ఇరాన్‌కు రష్యా నుంచి సహాయం అందుతున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి పుతిన్ ప్రభుత్వం దశలవారీగా డ్రోన్లను డెలివరీ చేస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెలాఖరుకు ఆ రవాణా పూర్తికానుందని వెల్లడించాయి. డ్రోన్లతో పాటు ఆహారం, ఔషధాలను కూడా పంపిస్తోందని రాసుకొచ్చాయి. "ఇరాన్ అభివృద్ధి చేసిన డ్రోన్లను రష్యా తయారుచేస్తోంది. వాటిని ఉక్రెయిన్ యుద్ధంలో ఉపయోగిస్తోంది. ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ షిప్‌మెంట్లు చేస్తోంది" అని పశ్చిమదేశాల నిఘా సమాచారాన్ని ఉటంకించాయి. అమెరికా యుద్ధ విమానాలు, యుద్ధనౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్‌కు రష్యా 'రియల్ టైమ్ ఇంటెలిజెన్స్' సహకారం అందిస్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆ సమాచారాన్ని ఇరాన్‌కు రష్యా చేరవేస్తోందని వాటి సారాంశం. ఇక తాజా కథనాలపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి స్పందించారు. "ప్రస్తుతం చాలా నకిలీ వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఒకటి మాత్రం వాస్తవం. ఇరాన్ నాయకత్వంతో మా సంప్రదింపులు కొనసాగిస్తున్నాం" అని స్పష్టం చేశారు.

### ఇరాన్‌లోని రష్యా ఉద్యోగులు వెనక్కి..

ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుంచి తన ఉద్యోగులను రష్యా వెనక్కి రప్పించింది. మంగళవారం ఈ ప్లాంట్‌పై క్షిపణి పడిన నేపథ్యంలో 163 మంది సిబ్బందిని అక్కడినుంచి తరలించింది. ఈ ప్లాంట్‌ను నిర్మించింది రష్యానే. మిగతా యూనిట్ల నిర్మాణం కోసం అక్కడ కొందరు సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి అక్కడ కార్యకలాపాలను నిలిపివేసింది.

## నా మాటలు సీరియస్‌గా తీసుకోండి

### ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక




**వాషింగ్టన్ :** ఇరాన్‌తో యుద్ధం ముగింపు కోసం ప్రయత్నాలు జరుగుతోన్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. చర్చల విషయంలో ఇరాన్ వింతగా ప్రవర్తిస్తోందన్నారు. ఆ దేశం ఒప్పందం కోసం ప్రాధేయపడుతూనే.. బయటకు మాత్రం అంగీకరించడం లేదన్నారు. "వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమై, తిరిగి పుంజుకునే అవకాశం లేకుండా పోయినందున అలా వేడుకోవాల్సిందే. అయినప్పటికీ, వారు కేవలం మా ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు సీరియస్‌గా వ్యవహరించడం మంచిది. ఆలస్యమైతే.. వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. దాని పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయి" అని సామాజిక మాధ్యమం ట్రుత్‌లో ట్రంప్ పోస్టు చేశారు. కొన్నిగంటల ముందు కూడా ట్రంప్ ఇవే వ్యాఖ్యలు చేశారు. రిపబ్లికన్ పార్టీ విరాళాల సేకరణ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. "యుద్ధం ముగింపు విషయంలో చర్చలు జరుపుతున్నాం. ఆ ఒప్పందం కోసం ఇరాన్ ప్రాధేయపడింది. కానీ, ఆ విషయాన్ని వారు బయటకు చెప్పట్లేదు. ఎందుకంటే సొంత ప్రజల చేతుల్లోనే హత్యకు గురవుతారని వారు భయపడుతున్నారు" అని అన్నారు. మరోవైపు ఇరాన్ నుంచి భిన్నమైన స్పందన వచ్చింది. అమెరికా ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని, ఘర్షణల ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం లేదని ఆ దేశ విదేశాంగమంత్రి స్పష్టం చేశారు.

### నాటో దేశాలు ఏమీ చేయట్లేదు: ట్రంప్

ఇరాన్ యుద్ధం విషయంలో నాటో దేశాల నుంచి ఎలాంటి మద్దతు లభించకపోవడంపై ట్రంప్ మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఇప్పటికే మిలిటరీ పరంగా తీవ్రంగా నష్టపోయిన ఇరాన్ విషయంలో అమెరికాకు నాటో దేశాలు ఏమాత్రం సహకరించడం లేదు. నాటో నుంచి ఎలాంటి అవసరం లేదు. కానీ, ఇలాంటి ముఖ్యమైన సమయంలో వారు ప్రవర్తించిన తీరును ఎప్పటికీ మర్చిపోం" అని మరో పోస్టు చేశారు.

## అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

### ఖర్గ్ ఐలాండ్‌లో భారీగా మందుపాతరలు



**టెహ్రాన్, మార్చి 26 :** ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్‌ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించు కోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.

## అమెరికా వెళ్తున్నారా..? ఇకపై మరిన్ని వీసాలకు 'సోషల్ వెట్టింగ్'




**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే హెచ్-1బీ వంటి కొన్ని వీసాలకు 'సోషల్ మీడియా వెట్టింగ్'ను అమలుచేస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ నిబంధనను మరిన్ని వీసా కేటగిరీలకు తప్పనిసరి చేసింది. మార్చి 30 నుంచి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఏ-3, సీ-3 (డొమెస్టిక్ వర్కర్లు), జీ-5, హెచ్-3, హెచ్-4 (హెచ్-3 డిపెండెంట్స్), కె, క్యూ, ఆర్, ఎస్, టీ, యూ వీసాల దరఖాస్తుదారులకు కూడా ఇకనుంచి 'సోషల్ వెట్టింగ్' చేయనున్నారు. జాతీయ భద్రత పేరుతో గతేడాది ఈ నిబంధనను అమెరికా తీసుకొచ్చింది. గత డిసెంబరు నుంచి హెచ్1బీ, హెచ్4, ఎఫ్, ఎం, జే వీసాలకు దరఖాస్తు చేసుకునేవారి ఆన్‌లైన్ యాక్టివిటీని క్షుణ్ణంగా తనిఖీ చేస్తోంది. సోషల్ మీడియా వెట్టింగ్.. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేస్తారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సామాజిక మాధ్యమ ఖాతాల సెట్టింగ్‌లను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాల్సి ఉంటుంది. సోషల్ మీడియాలో వారు ఎలాంటి కంటెంట్ పోస్ట్ చేస్తున్నారు? వారివల్ల అమెరికా భద్రతకు ముప్పు ఉందా? అన్న కోణంలో అధికారులు ఈ తనిఖీలు చేస్తారు.



## దేశంలో ఊపందుకున్న పర్యటకం

**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గల్ఫ్ దేశాల్లో పర్యటక రంగానికి బ్రేక్ పడింది. యుద్ధం వేళ ఆయా దేశాలకు వెళ్లేందుకు పర్యటకులు భయపడుతున్నారు. ఈ క్రమంలోనే భారతీయులు కూడా గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు చేసుకొన్న తమ వేసవి విహారయాత్రలను రద్దు చేసుకుంటున్నారు. దీంతో మన దేశంలోని టూరిస్టు ప్రాంతాలకు డిమాండ్ పెరిగింది. ఈ పరిణామాలు స్వదేశీ పర్యటకానికి ఊతమిస్తున్నాయి. వేసవి సెలవుల్లో అమెరికా, ఐరోపా దేశాలను సందర్శించేందుకు ఇప్పటికే ప్రణాళిక వేసుకొన్న టూరిస్టులు పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి భయపడి ప్రస్తుతం దేశంలోని ప్రముఖ పర్యటక ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నారు. లద్దాఖ్, రిషికేశ్, శిమ్లా, మనాలీ, షిల్లాంగ్ వంటి శీతల ప్రదేశాలను వేసవిలో సందర్శించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పర్యటకుల్లో దాదాపు 65% మంది దేశంలోని వివిధ ప్రాంతాలను చుట్టేసేందుకు ప్లాన్ చేసుకుంటున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ వంటి ప్రాంతాలకు గతంతో పోలిస్తే ఇప్పుడు 30శాతం బుకింగ్‌లు పెరిగాయి. 23శాతం మంది ఆధ్యాత్మిక పర్యటనలకు ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే విదేశీ పర్యటనలకు వెళ్లాలనుకునేవారు ఎక్కువగా వియత్నాం, నేపాల్, శ్రీలంక, ఇండోనేసియా, సింగపూర్, థాయ్‌లాండ్‌లను ఎంచుకుంటున్నట్లు ట్రావెల్ ఏజెన్సీల గణాంకాలు తెలిపాయి.



## ప్రధానిపై ఏఐ వీడియోలు

### 'ఎక్స్'పై సైబర్ పోలీసుల కేసు

**న్యూఢిల్లీ :** ఏఐ జనరేటెడ్ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో విపరీతంగా వాడేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ప్రధాని మోదీ, ఎన్నికల కమిషన్‌పై ఏఐ ఆధారిత వీడియోలు ఎక్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలోనే కేరళకు చెందిన సైబర్ పోలీసులు సదరు సామాజిక మాధ్యమంపై కేసు నమోదు చేశారు. "ఆ వీడియోలు ప్రజలను తప్పుదారి పట్టించేలా, దేశ ప్రధాని, ఎలక్షన్ కమిషన్ పరువుకు భంగం కలిగేలా ఉన్నాయి. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపేవిధంగా వాటిని రూపొందించారు. అందుకే వాటిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చింది" అని సైబర్ పోలీసులు వెల్లడించారు. ఎక్స్ సంస్థతో పాటు ఆ ఏఐ వీడియోలు పోస్ట్ చేసిన ఓ యూజర్ ఖాతాపై కూడా తిరువనంతపురంలోని సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## కెనడాలో కీలక చట్టం..

### ఖలిస్థానీల ఆగడాలకు చెక్

**కెనడా:** విద్వేషపూరిత చర్యలు, నేరాలను అరికట్టేందుకు తీసుకొచ్చిన 'కాంబాటింగ్ హేట్' (సీ9 బిల్లు) బిల్లుకు కెనడా చట్టసభ ఆమోదం తెలిపింది. ఈ కీలక బిల్లుకు హౌస్ ఆఫ్ కామన్స్ ఆమోదముద్ర వేయగా, అనంతరం దీనిని ఎగువసభ (సెనెట్)కు పంపించారు. విద్వేష చిహ్నాలను బహిరంగంగా ప్రదర్శించడాన్ని నేరంగా పరిగణిస్తారు. ఇది అమల్లోకి వస్తే ప్రార్థనా స్థలాలపై దాడులు, ఖలిస్థానీ మద్దతుదారుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని విశ్లేషకుల అంచనా. ఈ చట్టం కోసం కెనడాలోని భారత సంతతి వ్యక్తులు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్నారు. కెనడాలో ఖలిస్థానీల ఆగడాలు ఇటీవల పెరిగిపోయాయి. కొన్ని వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుంటూ బెదిరింపులకు పాల్పడుతుండటం, విధ్వంసం సృష్టించడం.. తదితర ఘటనలు పెరుగుతున్నాయి. ఈ తరహా ఘటనలపై ప్రవాస భారతీయులు ఎన్నో ఏళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి తరుణంలోనే విద్వేష చర్యలకు సంబంధించి కొత్త బిల్లు ఆమోదం పొందడం ఊరట కలిగించే విషయం. నిషేధిత సంస్థల చిహ్నాలను బహిరంగంగా ప్రదర్శించడం, కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొని విద్వేషాన్ని రెచ్చగొట్టడం వంటి చర్యలను కొత్త బిల్లు ప్రకారం తీవ్ర నేరంగా పరిగణిస్తారు. యూదులు, ముస్లింలు, ఇతర మతాల వారిని ఆయా ప్రార్థనా స్థలాల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం కూడా నేరమే. ఇటువంటి చర్యలకు పాల్పడేవారికి గరిష్ఠంగా పదేళ్ల వరకు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, కన్జర్వేటివ్‌లు మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు.




## ఏడుగంటలు గాల్లో..

### సౌదీ గగనతలం నుంచి ఎయిరిండియా విమానం యూటర్న్

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం ఏడుగంటల పాటు గాల్లోనే ఉండాల్సి వచ్చింది. చివరకు బయల్దేరిన చోటే ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. సాంకేతిక కారణంతో సౌదీ అరేబియా గగనతలం నుంచి అది వెనుతిరగాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ రోజు ఉదయం 6.13 గంటల సమయంలో దిల్లీ నుంచి బయల్దేరిన ప్రయాణికుల విమానం లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కావాల్సి ఉంది. కానీ సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించిన తర్వాత అది వెనుతిరిగి, మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మళ్లీ దిల్లీలో ల్యాండ్ అయింది. ఫ్లైట్‌రాడార్ డేటా ప్రకారం.. అప్పటికే అది 3,300 కి.మీ. ప్రయాణించింది. సౌదీ నుంచి లండన్‌కు వెళ్లాలంటే ఆరు నుంచి ఏడు గంటల సమయం పడుతుంది. అయితే ఇలా అకస్మాత్తుగా వెనుతిరగడానికి సాంకేతిక సమస్య కారణమని తెలుస్తోంది. "ఎయిరిండియా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే ప్రస్తుతం సాంకేతికంగా పూర్తిస్థాయి తనిఖీలు చేస్తున్నాం. అవి పూర్తవడానికి కొంచెం సమయం పడుతుంది" అని విమానయాన సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. విమానంలో శబ్దాలు వినిపించడం వల్లే వెనక్కి మళ్లించినట్లు సమాచారం. పది రోజుల క్రితం ఇదే విమానాన్ని దారిమళ్లించారు. మార్చి 15న దిల్లీ నుంచి న్యూయార్క్ బయల్దేరిన విమానాన్ని ఐర్లాండ్‌కు మళ్లించడం గమనార్హం. అప్పుడు సాంకేతిక సమస్యే కారణమని సంస్థ వెల్లడించింది.

# ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు

## ఖండించిన రిలయన్స్




దిల్లీ: ఇరాన్ చమురుపై ఆంక్షలు తొలగిన ఆ దేశం నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ చమురు కొనుగోలు చేసిందన్న వార్తలను ఆ సంస్థ ఖండించింది. సుమారు 5 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై ఆ సంస్థ స్పందించింది. "ఇరాన్ ముడి చమురును కొనుగోలు చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలను ఖండిస్తున్నాం. అవి పూర్తి నిరాధారమైనవి. తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయి. సంబంధిత మీడియా సంస్థలు ప్రచురణకు ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అంటూ రిలయన్స్ ఇండస్ట్రీస్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియా సంక్షోభం ఫలితంగా అంతర్జాతీయంగా ముడిచమురు బ్యారెల్ ధర 100 డాలర్లు దాటిన నేపథ్యంలో ఇరాన్ చమురు కొనుగోలు చేసుకోవచ్చని అమెరికా ప్రకటించింది. ఆంక్షలు ఎత్తివేసిన నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 5 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురును నేషనల్ ఇరానియన్ ఆయిల్ కో (ఎన్ఐఓసీ) నుంచి కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ధర కూడా బ్యారెల్ బ్రెంట్ ముడిచమురుపై 7 డాలర్లు అదనంగా చెల్లించిందంటూ సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో ఆ వార్తలు అవాస్తవమంటూ రిలయన్స్ ఖండించింది.



# బిజినెస్




# 700 మందికి మెటా లేఆఫ్‌లు

## వారికి రూ.8,600 కోట్లు..

కృత్రిమ మేధ రాకతో టెక్ రంగంలోని ఉద్యోగులకు లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా 700 మందిని ఉద్యోగాల్లో నుంచి తొలగించింది. అయితే, ఈ లేఆఫ్‌లకు కొన్ని గంటల ముందే టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కంపెనీ కొత్త స్టాక్ ఆప్షన్లు ప్రకటించడం చర్చనీయాంశమైంది. రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా ఉద్వాసన పలికింది. ఈ మేరకు కంపెనీ విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. రియాల్టీ ల్యాబ్స్ డివిజన్‌లో కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో ఈ విభాగం నుంచి 1000 మందిని మెటా తొలగించింది. ఏఐలో పెట్టుబడులు పెంచుతోన్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యలో కోత పెట్టాలని మెటా భావిస్తోంది. ఇందులోభాగంగా ఈ ఏడాది దాదాపు 16 వేల మందికి లేఆఫ్‌లు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇందులోభాగంగానే తాజాగా తొలగింపులు చేపట్టినట్లు సమాచారం. అయితే, లేఆఫ్‌లు ఎదుర్కొన్నవారిలో కొందరికి కంపెనీలోనే ఇతర విభాగాల్లో ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది.

### వారికి రూ.8,600కోట్లు..

ఓవైపు, సిబ్బంది సంఖ్యను తగ్గించుకుంటోన్న మెటా.. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. లేఆఫ్‌ల ప్రకటనకు ఒకరోజు ముందే తమ కీలక ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. ఈ స్కీమ్‌తో కొంతమంది సీనియర్ ఉద్యోగులకు వచ్చే ఐదేళ్లలో వేతన పరిహారం దాదాపు 921 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.8,600 కోట్లు) మేర పెరగనుంది. ఏఐ శకంలో అత్యున్నత నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఈ ప్రోత్సాహకాలు ప్రకటించినట్లు మెటా వర్గాలు వెల్లడించాయి.

### మెటా, యూట్యూబ్‌కు జరిమానా

ఇదిలాఉండగా, సోషల్ మీడియా అడిక్షన్ కేసులో మెటా, యూట్యూబ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్లాట్‌ఫామ్‌ల డిజైన్ కారణంగా ఓ యువతి సామాజిక మాధ్యమాలకు బానిసైందని, దానివల్ల ఆమె మానసిక ఆరోగ్యం దెబ్బ తిందన్న ఆరోపణలపై నమోదైన కేసులో కాలిఫోర్నియా కేసు తాజాగా తీర్పునిచ్చింది. ఈ కేసులో మెటా, యూట్యూబ్ నిర్లక్ష్యంగా వ్యవహరించాయని కోర్టు నిర్ధరించింది. ఇందుకుగానూ 6 మిలియన్ డాలర్లు జరిమానా విధించింది. ఇందులో 70శాతం మెటా, 30 శాతం యూట్యూబ్ చెల్లించాలని ఆదేశించింది.



# బ్యాంకులకు మూడు రోజుల వరుస సెలవులు

బ్యాంకులకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 27న (శుక్రవారం) బ్యాంకులు తెరుచుకోవు. దీంతో పాటు నాలుగో శనివారం (మార్చి 28), ఆదివారం (మార్చి 29) కావడంతో తెలుగు రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేయవు. మళ్లీ సోమవారమే (మార్చి 30) బ్యాంకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. క్యాష్ విత్‌డ్రా, చెక్కు క్లియరెన్సులు, డాక్యుమెంట్ సబ్మిషన్, ఇతర వ్యక్తిగత సేవలు ఈ మూడు రోజుల పాటు అందుబాటులో ఉండవు.



# పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు..


## 60 రోజులకు సరిపడా స్టాక్ : కేంద్రం

**దిల్లీ:** దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. 60 రోజులకు సరిపడా స్టాక్ ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీకి కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని కొట్టి పారేసింది. తప్పుదోవ పట్టించేలా ప్రచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తంచేసింది. దేశవ్యాప్తంగా ఉన్నట్లుండి పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులుతీరుతున్న నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రపంచంలోనే భారత్ నాలుగో అతిపెద్ద రిఫైనర్ అని, ఐదో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతిదారుగా ఉందని కేంద్రం పేర్కొంది. దేశీయంగా తగినంత సరఫరా కలిగి ఉండడమే కాకుండా.. 150కి పైగా దేశాలకు శుద్ధి చేసిన ఇంధనాలను సరఫరా చేస్తోందని ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలో ప్రతి రిఫైనరీ నూరు శాతం ఉత్పత్తాదక సామర్థ్యంతో పనిచేస్తున్నాయని తెలిపింది. దేశంలో తదుపరి 60 రోజులకు సరిపడా క్రూడాయిల్ చమురు కంపెనీల వద్ద ఉందని కేంద్రం తెలిపింది. వ్యూహాత్మక నిల్వలతో కలిపి 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమై 27వ రోజులు మాత్రమే అయ్యిందని గుర్తుచేసింది. భౌగోళిక పరిణామాలతో సంబంధం లేకుండా రాబోయే రెండు నెలల పాటు స్థిరంగా చమురు సరఫరా చేయడానికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టంచేసింది. అలాగే, దేశీయంగా ఎల్‌పీజీ నిల్వలు కూడా సరిపడా ఉన్నాయని కేంద్రం పేర్కొంది. దేశీయంగా ఉత్పత్తి పెంచామని, తద్వారా దిగుమతి చేసుకోవాల్సిన అవసరం కూడా తగ్గిందని తెలిపింది. ఎల్‌పీజీకి కొరత రాకుండా ఉండేందుకు పలు దేశాల నుంచి కార్గోలను తెప్పిస్తున్నామని వెల్లడించింది. ఇంధనం విషయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, కల్పిత ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది.



# సీజన్ మధ్యలో బరిలోకి దిగుతా

## కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు.తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు. 'నేను వెన్ను గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నా. ప్రస్తుతం నేను బాగానే ఉన్నా. చిన్నగా నెట్స్‌లో బౌలింగ్ కూడా చేయగలుగుతున్నా. ఐపీఎల్ త్వరలోనే ప్రారంభం కానుంది. కానీ నేను ఆరంభ మ్యాచ్‌లు ఆడలేకపోతున్నా.టోర్నీ మధ్యలో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అంతా అనుకున్నట్లు జరిగితే నేను టోర్నీ రెండో భాగం, ఫైనల్స్‌లో మైదానంలోకి దిగుతాను' అని కమిన్స్ తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా తొలి మ్యాచ్ చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం(మార్చి 28న) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే.




# టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే నా లక్ష్యం

## ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా వ్యాఖ్యలు

టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన లక్ష్యమని ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా అన్నాడు. అందుకోసం ఎంతకైనా తెగిస్తానని, 200 శాతం కష్టపడుతానని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచిన పృథ్వీ షాను ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కనుకరించి రూ.75 లక్షల కనీస ధరతో కొనుగోలు చేసింది.అతనికి తుది జట్టులో చోటు దక్కుతుందా? లేదా?అనేది గ్యారెంటీ లేదు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఓ వార్తా ఎజెన్సీతో మాట్లాడిన పృథ్వీ షా.. టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన ఏకైక లక్ష్యమని చెప్పాడు. 'టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడం కోసం నేను ఇంకా క్రికెట్ ఆడుతున్నాను. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందుకోసం నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ కష్టపడుతున్నాను. వాస్తవానికి ఈ విషయం గురించి మాట్లాడటానికి నాకు ఇష్టం లేదు. కానీ భారత జట్టులోకి తిరిగి రావడానికి, ట్రోఫీని గెలవడానికి నా సాయశక్తులా ప్రయత్నిస్తాను. జట్టు విజయం కోసం 100 శాతం కాదు.. 200 శాతం కృషి చేస్తాను.గత కొన్నేళ్లుగా నేను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాను. వాటన్నింటినీ నేను చిరనవ్వుతో స్వీకరించాను. నేను తిరిగి జట్టులోకి వచ్చినా.. అవన్నీ నా మనసులోనే ఉంటాయి. టీమిండియాలోకి రావాలంటే ఒకటే మార్గం. కష్టపడాలి.. సాయశక్తుల కృషి చేయాలి. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలి.ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టులో చోటు గురించి ఆలోచించడం లేదు. ఒకవేళ కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే.. అతనితో కలిసి ఎవరు ఆడినా బాగా ఆడాలి. నేనే ఓపెనింగ్ చేయాలని కోరుకోవడం లేదు. ఎవరు ఓపెనింగ్ చేసినా.. జట్టుకు విజయాన్ని అందించాలి.తుది జట్టులో ఖచ్చితంగా పోటీ ఉంది. మీరు రంజీ ట్రోఫీ ఆడినా.. ఐపీఎల్ , టీమిండియా, ఇండియా-ఏ తరపున ఆడినా క్రికెట్‌లో పోటీ అనేది ఉంటుంది. ప్రస్తుతం 10 మంది ఓపెనర్లు ఉన్నారు. కాబట్టి పోటీ ఖచ్చితంగా ఉంటుంది.'అని పృథ్వీ షా చెప్పుకొచ్చాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారాజువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. టీమిండియా భవిష్యత్తు సారథి అవుతాడని ప్రశంసలు అందుకున్న ఈ ముంబై కుర్రాడు.. ప్రస్తుతం ఐపీఎల్‌లోనూ నిలదొక్కుకోలేకపోతున్నాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి.

# మరో టైటిల్‌పై సన్‌రైజర్స్ గురి



ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో టైటిల్‌పై గురిపెట్టింది. చివరగా ఆరెంజ్ ఆర్మీ డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో టైటిల్ అందుకుంది. ఆ తర్వాత 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయింది. గతేడాది పేలవ ప్రదర్శనతో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సారైనా మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ అందుకోవాలనే కసితో ఉంది. అయితే ఫిట్‌నెస్ సమస్యలతో ప్యాట్ కమిన్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం జట్టుకు గట్టి ఎదురుదెబ్బ. విధ్వంసకర బ్యాటర్లతో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా బౌలింగ్ విభాగం బలహీనంగా ఉంది. ప్యాట్ కమిన్స్ లేని లోటును తీర్చే బౌలర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అంతేకాకుండా వేలంలోకి వదిలేసిన మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేసే బౌలర్ ఎవరూ జట్టులో కనిపించడం లేదు. దాంతోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 250o పరుగులు చేసినా మ్యాచ్ గెలవలేదని ఆకాశ్ చోప్రా వంటి విశ్లేషకులు బల్ల గుద్ది చెబుతున్నారు. విధ్వంసకర బ్యాటర్లు జట్టులో ఉన్నా.. దూకుడుగా ఆడి ఆల్‌టైమ్ రికార్డు స్కోర్లు నమోదు చేసినా.. జట్టు గెలుస్తుందా? అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. గత సీజన్‌లోనూ పేలవ బౌలింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ప్రాక్టీస్‌లో ఆరెంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటర్లే దూకుడుగా ఆడి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలోనే దూకుడే జట్టుకు బలం, బలహీనతగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్లాట్ పిచ్‌లపై ఆడిన మ్యాచ్‌ల్లో గెలవగా.. స్లో వికెట్స్‌పై ఓటమిపాలైంది. కాస్త నెమ్మదిగా ఉన్న పిచ్‌పై సన్‌రైజర్స్ బ్యాటర్లు తేలిపోతుండగా.. బౌలర్లు పూర్తిగా చేతులెత్తేస్తున్నారు.ఈ సమస్యను అధిగమించేందుకే సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్లను కొనుగోలు చేసింది. స్మరణ్ రవిచంద్రన్, హర్ష్ దూబె, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగె, శివమ్ మావి, సకిబ్ హుస్సేన్, క్రైనిస్ ఫులెట్రా అనే బౌలర్లను కొనుగోలు చేసింది. అయితే ఇందులో మెజార్టీ ఆటగాళ్లకు ఐపీఎల్ ఆడిన అనుభవం లేదు. వీళ్లలో ఏ ఇద్దరు అసాధారణ ప్రదర్శన కనబర్చినా సన్‌రైజర్స్ బౌలింగ్ కష్టాలు తీరుతాయి. లేదంటే జట్టు మరోసారి ప్లే ఆఫ్స్ చేరకుండా అస్సాం ట్రైన్ ఎక్కాల్సిందే.

# ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల



ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించి పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 20 మ్యాచ్‌లతో కూడిన తొలి దశ షెడ్యూల్‌ను మాత్రమే ప్రకటించిన బీసీసీఐ.. గురువారం మిగిలిన 50 మ్యాచ్‌ల వివరాలను వెల్లడించింది. మార్చి 28 నుంచి మే 24 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనుండగా.. మే 31న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ఈ సీజన్‌కు తెరపడనుంది. అయితే ప్లేఆఫ్స్ వేదికలను ఇంకా ఖరారు చేయలేదు. సెకండాఫ్ షెడ్యూల్‌లో 12 వేదికల్లో మొత్తం 50 మ్యాచ్‌లు జరగనుండగా.. ఇందులో 8 డబుల్ హెడర్స్ ఉన్నాయి. డబుల్ హెడర్స్ ఉన్న రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు ఒక మ్యాచ్, రాత్రి 7:30 గంటలకు రెండో మ్యాచ్ మొదలవుతుంది. సెకండాఫ్ షెడ్యూల్‌లో తొలి మ్యాచ్ ఏప్రిల్ 13న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరగనుంది. మొత్తంగా హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, అహ్మదాబాద్, లక్నో, జైపూర్, ధర్మశాల, న్యూ చండీగఢ్, రాయ్‌పూర్ వేదికల్లో ఐపీఎల్ 2026 మ్యాచ్‌లు జరగనున్నాయి. సెకండాఫ్ షెడ్యూల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం 10 మ్యాచ్‌లు ఆడనుంది. ఉప్పల్ వేదికగా మొత్తం ఏడు మ్యాచ్‌లు జరగనున్నాయి. డేవిడ్ వార్నర్ సారథ్యంలో ఐపీఎల్ 2016 టైటిల్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయింది. ఈ సీజన్‌లోనైనా టైటిల్ గెలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది.

# పాకిస్థాన్ ఆటగాళ్లపై వార్నర్ ఆగ్రహం


పాకిస్థాన్ ఆటగాళ్లపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ ప్రీమియం ఆటగాళ్లకు కనీస ఇంగిత జ్ఞానం లేదని, ప్రెస్‌మీట్‌లో ఎలా ఉండాలో కూడా తెలియదని అసహనం వ్యక్తం చేశాడు.పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డేవిడ్ వార్నర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) 2026 సీజన్‌కు నేడు తెరలేవనుంది. ఈ క్రమంలో బుధవారం లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో కెప్టెన్ల రౌండ్ టేబుల్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ టోర్నీలో కరాచీ కింగ్స్‌కు సారథ్యం వహిస్తున్న డేవిడ్ వార్నర్.. పాక్ ఆటగాళ్ల తీరును తప్పుబడుతూ అసహనం వ్యక్తం చేశాడు.ప్రెస్ మీట్‌లో వార్నర్ తన జట్టు వ్యూహాల గురించి సీరియస్‌గా వివరిస్తుండగా.. పక్కనే కూర్చున్న ఇతర జట్ల కెప్టెన్లు షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, సౌద్ షకీల్ ఒకరిపై ఒకరు జోకులు పేల్చుకుంటూ నవ్వుకున్నారు. వార్నర్ చెప్పే మాటలను పట్టించుకోలేదు. దాంతో అతను తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. 'అసలు ఇక్కడ ఏం జరుగుతోంది? ఇలా అడుగుతున్నందుకు క్షమించండి. ఇక్కడ కొంతమంది స్కూల్ పిల్లల్లా ప్రవర్తిస్తున్నారు. వీళ్లు తమను తాము ప్రీమియం ప్లేయర్స్ అని పిలుచుకుంటున్నారు. కానీ వీరి ప్రవర్తన మాత్రం చిన్న పిల్లల కంటే అధ్వాన్నంగా ఉంది. ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎలా ప్రవర్తించాలో కూడా వీరికి తెలియదా?'అని మండిపడ్డాడు.డేవిడ్ వార్నర్ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వార్నర్‌ను కొందరు తప్పుబడుతుంటే మరికొందరు సమర్థిస్తున్నారు.



# దురంధర్ ప్రచారంపై చర్యలు తప్పవు

## దర్శకుడు ఆదిత్య ధర్ హెచ్చరిక

దర్శకుడు ఆదిత్య ధర్ తన తాజా చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించారు. నెట్టింట వైరల్ అవుతున్న ఒక మార్ఫింగ్ ఫోటోపై ఆయన స్పష్టతనిచ్చారు. అది సినిమాకు సంబంధించినది కాదంటూ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా 'ధురంధర్2' చిత్రానికి లభిస్తోన్న ఆదరణ చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. అయితే, కొంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి మా అధికారిక ప్రోమోలను మారు-స్తూ తప్పుడు కథనాలను సృష్టిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఈ చిత్రంలోని హంజా (జస్కీత్) పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పూర్తిగా అబద్ధం. మా సినిమాలో కానీ, మేము విడుదల చేసిన ఏ ఇతర అధికారిక వీడియోల్లో కానీ అలాంటి సీన్ లేదు. ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని కొందరు చేస్తోన్న పని. సిక్కులు అంటే నాకెంతో గౌరవం. ఈ చిత్రంలో ప్రతి పాత్రను ఎంతో బాధ్యతతో వారిపై గౌరవంతోనే చిత్రీకరించాం. ఏఐతో సృష్టించిన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరుతున్నాను. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాను అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలైంది. తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఏడు రోజుల్లో రూ. 1000కోట్ల క్లబ్‌లో చేరినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటివరకూ రూ. 1,006 కోట్లు తన ఖాతాలో వేసుకుంది.



# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

## డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు

'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబం తో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయ వంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరిం చారు. డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినం దుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.



# ఆస్వాదించండి విమర్శించకండి..

## డ్రెస్సింగ్‌పై వస్తున్న ట్రోల్స్‌పై స్పందించిన దిశా పటాని

బ్యూటీ దిశా పటాని 'కల్కి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ప్రభాస్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన ఈ మూవీలో పాన్ ఇండియా రేంజ్‌లో విజయం అందుకున్నప్పటికీ.. ఇందులో దిశ పాత్రకు మాత్రం అంతగా బజ్ రాలేదు. అయితే.. రీసెంట్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ కల్కి 2లో మాత్రం తన పాత్ర చాలా కీలకంగా ఉండబోతున్నట్లు తెలుపగా ఈ యంగ్ బ్యూటీ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇక సినిమాల విషయం పక్కన పెడితే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈ బోల్డ్ బ్యూటీ.. తన గ్లామర్‌తో యూత్‌ను మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. అలాగే బోల్డ్ లుక్‌లో కనిపించడంతో విమర్శలు సైతం ఎదురవుతుంటాయి. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఈవెంట్‌లో తాను ధరించిన దుస్తులపై నెట్టింట ట్రోల్స్ స్టార్ట్ అయ్యాయి. రీసెంట్ ఇంటర్వ్యూలో నెగిటివ్ కామెంట్స్‌పై స్పందించిన దిశ.. 'నటీమణులను అభినందించండి తప్ప, వారు ధరించే దుస్తులను విమర్శించకండి. అంతేకాకుండా, ఆకర్షణ అండ్ అసభ్యత మధ్య ఉన్న తేడాను అర్థం చేసుకోకుండా ఎవరూ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టరు. మేము గ్లామర్‌గా ఉండి అందరిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తాం కానీ అసభ్యకరంగా ఉండము' అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

## ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్

పవన్ కళ్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.

# బ్యాండ్ మేళం... శ్రుతి తప్పింది!





యాదగిరి అలియాస్ గిరి (హర్ష్ రోషన్), రాజీ (శ్రీదేవి) బావామరదళ్లు. చిన్నప్పట్నుంచి కలిసే పెరుగుతారు. పెద్దయ్యాక ఇద్దరికీ పెళ్లి చేయాలని పెద్దలు ముందే అనుకుంటారు. కానీ, ఈ ఇద్దరూ పెరిగి పెద్దవుతున్న కొద్దీ పరిస్థితులు మారిపోతాయి. యాదగిరికి సంగీతమంటే ఇష్టం. రాజీనేమో చదువుల్లో టాపర్. ఆ విషయంలోనే ఇద్దరి మధ్య దూరం పెరుగుతుంది. పై చదువుల కోసం రాజీ పట్నం వెళ్తే, యాదగిరి మాత్రం ఊళ్లోనే స్నేహితులతో కలిసి మ్యూజిక్ బ్యాండ్ పెడతాడు. అందులో కూడా కలిసి రాదు. అయితే, యాదగిరి మాత్రం తన మరదలే తనకు కాబోయే భార్య అని చెప్పుకొంటుంటాడు. ఇక్కడే కథ అడ్డం తిరుగుతుంది. రాజీకి తన తండ్రి సాయన్న (సాయికుమార్) ఓ సంబంధం చూసి పెళ్లి చేయాలని నిర్ణయించుకుంటాడు. మరి రాజీ నిర్ణయం ఏమిటి? ఆమె పెళ్లి పీటల వరకూ వెళ్లాక ఏం జరిగింది?యాదగిరి తన మరదలు మనసుని గెలిచాడా లేదా?తనకు ఇష్టమైన సంగీత ప్రపంచంలో అతన్ని విజయం వరించిందా లేదా?తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే! బావ మరదళ్ల మధ్య ప్రేమకథ ఇది. 'ఉయ్యాల జంపాల' సహా చాలా తెలుగు సినిమాల్ని గుర్తు చేస్తాయి ఇందులోని కథాంశం, నాయకానాయికల పాత్రలు. రెండు కుటుంబాల్ని, పాత్రల్ని పరిచయం చేసే ఆరంభ సన్నివేశాలు వినోదాత్మకంగా బాగున్నా, ఆ తర్వాత కథ, కథనాల్లో కొత్తదనం లోపించింది. కథలు ఎలా ఉన్నా, కథనం, నవతరానికి నచ్చే సన్నివేశాలతో సినిమాలకు కొత్తదనాన్ని తీసుకొస్తుంటారు దర్శకులు. కానీ, ఈ సినిమాలో ఆ ప్రయత్నం కనిపించలేదు. ప్రేమకథలకు భావోద్వేగాలు కీలకం. కానీ, ఇందులో అవి కనిపించలేదు. ఏ కథైనా తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని రేకెత్తించాలి. సన్నివేశాల్లో బలం లేకపోవడంతో ఇందులోని మలుపులూ ఊహకు తగ్గట్టే సాగుతుంటాయి.

# తెరపైకి మరో రామాయణ కావ్యం

## వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




Edited,Printed, Published and Owned by DHANDYALA RAVI KUMAR, Printed at Gayathri Printers - ID : PRESS/2025/125/00007278, Address : Plot no: 69 to 75, 4th Line, IDA, Khanapuram, Khammam - 507002.Telangana. EDITOR: DHANDYALA RAVI KUMAR. RNI NO: APTEL/2008/26868. Ph: 9848156178, mail: organ.today@gmail.com , website : www.organnews.in